www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్
03 జూన్ 2023
సంపుటి:1 సంచిక: 224

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## ఆరు దశాబ్దాల అలుపెరుగని పోరు

**అవరోధాలను అధిగమిస్తూ దేశంలోనే అత్యంత బలీయమైన ఆర్థికశక్తిగా ఎదిగాం**

ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచే తెలంగాణ దోపిడీకి గురైంది

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో ముఖ్యమంత్రి కెసిఆర్

02





# మృత్యు శకటం

## గుడ్స్ రైలును ఢీకొట్టిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్

- 50 మందికిపైగా మృతి.. 250 మందికిపైగా గాయాలు
- మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం.. సహాయక చర్యలు కొనసాగింపు
- మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా.. క్షతగాత్రులకు 2 లక్షలు
- ఎక్కడికక్కడ కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. అత్యవసర నెంబర్లు అందుబాటులో..
- ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులు, ప్రతిపక్ష నేతల దిగ్భ్రాంతి

**భువనేశ్వర్ - విశాల భారతి**

ఒడిశాలో ఘోర రైలు ప్రమాదంలో జరిగింది. మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టి పట్టాలు తప్పింది. అయితే, ట్రాక్‌పై పడిన కోరమాండల్ రైలు బోగీలను మరో ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. బాలేశ్వర్ జిల్లా బహనాగ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా ప్రయాణికులు గాయపడినట్లు సమాచారం. మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ పరిహారాన్ని ప్రకటించింది.మృతుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు, స్వల్పంగా గాయపడిన వారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందిస్తామని తెలిపింది.

మిగతా 2లో..

## జగన్.. కేసీఆర్ మధ్య గ్యాప్

### చిచ్చు పెట్టిన శరత్ చంద్రారెడ్డి వ్యవహారం

అప్రూవర్ గా మారడంతో పొలిటికల్ హీట్

ఎంపీ రఘురామ వ్యాఖ్యలతో మరింత కలకలం





**విశాలభారతి, హైదరాబాద్:**

జగన్మోహన్ రెడ్డి, కేసీఆర్ మధ్య గొడవలు పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా? అంటే అవుననే అనిపిస్తోంది. ఢిల్లీలో వైసీపీ తిరుగుబాటు ఎంపీ రఘురామరాజు మాటలు విన్న తర్వాత అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇంతకీ విషయం ఏమిటంటే ఢిల్లీ లిక్కర్ స్కామ్ నిందితుల్లో ఒకడైన శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారిపోయారు. సో, అప్రూవర్‌గా మారిన శరత్ స్కామ్‌లో ఎవరి పాత్ర ఏమిటో ఈడీకి వివరించబోతున్నారు. శరత్ అప్రూవర్‌గా మారటానికి వివేకానందరెడ్డి హత్యకేసుకు రఘురామరాజు ముడిపెట్టి మాట్లాడారు. ఏ విధంగా అంటే వివేకా హత్యకేసులో రహస్య సాక్షి ఒకళ్ళున్నారని సీబీఐ హైకోర్టులో చెప్పింది.

మిగతా 2లో..

## పాలిటిక్స్ నా వల్ల కావు

**రాజకీయాల నుంచి తప్పుకుంటా**

**కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ హాట్ కామెంట్స్**



**విశాలభారతి, హైదరాబాద్:**

రాజకీయాలపై వైరాగ్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ రాజకీయాలు ఇక తన వల్ల కావు అంటూ వ్యాఖ్యలు చేశారు. మీడియాతో చిట్‌చాట్ చేసిన ఆయన 2018 నుంచి రాజకీయాలు పూర్తిగా డబ్బుమయం అయిపోయాయని ఆవేదన చెందారు. ఈ కమర్షియల్ పొలిటిక్స్‌కు తాను సెట్ అవను అంటూ మాట్లాడారు.

మిగతా 2లో..









# జగన్.. కేసీఆర్ మధ్య గ్యాప్

(మొదటిపేజీ తరువాయి)

ఇంతకీ విషయం ఏమిటంటే ఢిల్లీ లిక్కర్ స్కామ్ నిందితుల్లో ఒకడైన శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారిపోయారు. సో, అప్రూవర్‌గా మారిన శరత్ స్కామ్‌లో ఎవరి పాత్ర ఏమిటో ఈడీకి వివరించబోతున్నారు. శరత్ అప్రూవర్‌గా మారటానికి వివేకానందరెడ్డి హత్యకేసుకు రఘురామరాజు ముడిపెట్టి మాట్లాడారు. ఏ విధంగా అంటే వివేకా హత్యకేసులో రహస్య సాక్షి ఒకళ్ళున్నారని సీబీఐ హైకోర్టులో చెప్పింది. అవసరం వచ్చినపుడు రహస్య సాక్షిని ప్రవేశపెడతామని చెప్పింది. అయితే సీబీఐ చెప్పిన మాట మీద ఎవరికీ నమ్మకం లేదు. ఎందుకంటే హత్యను కళ్ళారా చూసిన ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగయ్య ఇప్పటికే తన వాగ్మూలాన్ని ఇచ్చేశాడు. రంగయ్యకు మించిన ప్రత్యక్ష సాక్షి ఉండరు. హత్య కేసు దర్యాప్తును తన ఇష్టంవచ్చినట్లు చేస్తున్న సీబీఐకి కడప ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ పిటీషన్ విషయంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సందర్భంలోనే రహస్య సాక్షి ఉన్నట్లు సీబీఐ చెప్పింది. ఇప్పుడు ఈ విషయంపైనే రెబల్ ఎంపీ మాట్లాడుతూ.. రహస్య సాక్షి ఎవరో బయటపడకుండా ఉండాలంటే లిక్కర్ స్కామ్‌లో కీలక వ్యక్తులెవరనే విషయాన్ని శరత్ చెప్పేట్లుగా ఒప్పందం జరిగిందట. అంటే నిందితుడైన శరత్ అప్రూవర్‌గా మారటానికి జగన్మోహన్ రెడ్డే కారణమని రఘురామరాజు ఆరోపణ. అప్రూవర్‌గా మారిన శరత్‌తో కల్వకుంట్ల కవిత పేరు చెప్పించేందుకు జగన్ రెడీ అయ్యారనేది రెబల్ ఎంపీ చెబుతున్నారు. కవితను ఇరికించి రహస్య సాక్షిని బయటపెట్టకుండా కాపాడుకునేందుకు కేసీఆర్‌కు జగన్ ద్రోహం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోందని రఘురామరాజు చెప్పారు. ప్రచారం చేసేదీ వీళ్ళే, వార్తలు రాయించేదీ వీళ్ళే, మళ్ళీ ప్రచారం జరుగుతోందని చెప్పేదీ వీళ్ళే. వివేకా కేసులో రహస్య సాక్షి ఉన్నాడని సీబీఐ కమిట్ అయిన తర్వాత బయటపెట్టకపోతే కోర్టు ఊరుకుంటుందా ? అసలు లిక్కర్ స్కామ్‌కు వివేకా హత్యకేసుకు ఏమిటి సంబంధం? ఇదంతా చూస్తుంటే జగన్ కేసీఆర్ మధ్య గొడవలు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లే అనుమానంగా ఉంది.

# పాలిటిక్స్ నావల్ల కావు

(మొదటిపేజీ తరువాయి)

తాను రాజకీయాల్లోకి వచ్చి ఇప్పటికే 30 ఏళ్లు అవుతోందని ఒక మంచి రోజు చూసుకుని, అక్టోబర్ లేదా నవంబర్‌లో పొలిటిక్ రిటైర్మెంట్ తీసుకోవాలని భావిస్తున్నట్టు చెప్పారు.

**షర్మిలతో కాంగ్రెస్ పెద్దలు మాట్లాడి ఉంటారు..**


తెలంగాణలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు రెండూ ఒకేసారి వస్తే కాంగ్రెస్‌కు లాభిస్తుందన్నారు. శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారడం ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక మలుపు అని అభిప్రాయపడ్డారు. ఈ పరిణామం ఆప్‌కు గట్టి దెబ్బేనన్నారు. కాంగ్రెస్‌లోకి షర్మిల వస్తారో లేదో తనకు తెలియదన్నారు. షర్మిలతో కాంగ్రెస్‌లోని పెద్దలే మాట్లాడి ఉంటారన్నారు.

**బీజేపీ పరిస్థితి బాలేదు..**

బీజేపీ పరిస్థితి ఏమంత బాగోలేదన్నారు. బీజేపీలో లోపలి వ్యక్తులు, బయటి వ్యక్తులు అన్నట్టుగా వ్యవహారం నడుస్తోందన్నారు. దేశంలో బీజేపీ ఊపు తగ్గిన మాట వాస్తవం అన్నారు ఉత్తమ్. అయితే ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం డబ్బులు ఖర్చు చేయనిదే పోటీ సాధ్యం కాని ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల నుంచి మాత్రమే తప్పుకుంటారా? లేక పూర్తిగా రాజకీయాలు వదిలేస్తారా అన్నది వేచిచూడాలి. కాకపోతే రాజకీయ నాయకులకు ఇలాంటి వైరాగ్యం అప్పుడప్పుడు వస్తుంటుంది. 100 ఏళ్లు వచ్చినా రేస్ నుంచి మాత్రం తప్పుకోరు. మరి ఉత్తమ్ ఏం చేస్తారో చూడాలి.

## సరికొత్త నెక్సాన్ ఈవీ

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఈవీ వాహనాల్లో నెక్సాన్..సరికొత్తగా మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చింది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలుగాను, గరిష్ఠంగా రూ. 19.54 లక్షలుగా నిర్ణయించింది. 26 సెంటిమీటర్ల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, హెచ్‌డీ రియర్ కెమెరా, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆరు భాషల్లో వాయిస్ కంట్రోల్ చేసే విధంగా ఈ నూతన వెర్షన్‌ను తీర్చిదిద్దినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.



# ఆరు దశాబ్దాల అలుపెరుగని పోరు

## అవరోధాలను అధిగమిస్తూ దేశంలోనే అత్యంత బలీయమైన ఆర్థికశక్తిగా ఎదిగాం

- ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచే తెలంగాణ దోపిడీకి గురైంది
- తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో ముఖ్య మంత్రి కెసిఆర్

**హైదరాబాద్ - విశాల భారతి**

తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకుంది. ప్రజల ఆశయం జయించి, 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ ఆవిర్భవించిన నాటి దృశ్యం గుర్తుచేసుకుంటే.. ఏ రంగంలో చూసినా విధ్వంసమే. అంతటా అలుముకున్నది గాఢాంధకారమే. అస్పష్టతలను, అవరోధాలను అధిగమిస్తూ తెలంగాణ దేశంలోనే అత్యంత బలీయమైన ఆర్థికశక్తిగా ఎదగడం ఒక చారిత్రాత్మక విజయం. తెలంగాణ ఏయే రంగాలలో ధ్వంసం చేయబడిందో ఆ రంగాలన్నింటినీ మళ్లీ చక్కదిద్ది సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యతను ప్రభుత్వం నిజాయితీగా చేపట్టింది. సమైక్య పాలకులు అనుసరించిన వివక్షా పూరిత విధానాలను మార్చేయడానికి పూనుకున్నది. 'తెలంగాణను పునరన్వేషించుకోవాలి, తెలంగాణను పునర్నిర్మించుకోవాలి' అనే నినాదంతో ముందడుగు వేసింది.తెలంగాణ దృక్పథంతో నూతన విధానాలను రూపకల్పన చేసుకున్నది. తెలంగాణ ప్రజల తక్షణ అవసరాలు, వనరులు, వాస్తవాలు, అందుబాటులో ఉన్న పరిస్థితుల ఆధారంగా వివిధ చట్టాలు ప్రణాళికలు, మార్గదర్శకాలన్నింటినీ రూపొందించుకున్నాం. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచే తెలంగాణ దోపిడీకి గురైందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 1969లోనే ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందని, మలిదశ ఉద్యమంలో పాల్గొనే అవకాశం తనకు దక్కిందని చెప్పారు. ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని వెల్లడించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన త్యాగమూర్తులకు నివాళులు అర్పించారు. ఒకసారి పోరాట చరిత్ర, అభివృద్ధి ప్రస్తానాన్ని తలచుకుందామని, భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందామన్నారు. 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభసందర్భంలో ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. మనం స్వప్నించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు దశాబ్ది ముంగిట నిలిచిన ఉజ్వల సందర్భంలో 60 ఏండ్ల పోరాట చరిత్రనీ, పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్నీ ఘనంగా తలుచుకుందాం. భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందాం.ప్రజల అభీష్టానికి భిన్నంగా తెలంగాణను ఆంధ్రాప్రాంతంతో కలిపి 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ ప్రజలు తమ అసమ్మతిని నిరంతరం తెలియజేస్తూనే వచ్చారు. 1969లో ఎగిసిపడిన తెలంగాణ ఉద్యమం రక్తసిక్తమైంది, దారుణమైన అణచివేతకు గురైంది.

1971 లో జరిగిన ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ డిమాండ్ కు మద్దతుగా ప్రజాతీర్పు వెలువడినప్పటికీ.. దానిని ఆనాటి కేంద్ర ప్రభుత్వం గౌరవించలేదు. ఫలితంగా తెలంగాణ సమాజంలో నాడు తీవ్ర నిరాశా నిస్పృహలు ఆవరించాయి. ఉద్యమాన్ని రగిలించేందుకు కొన్ని ప్రయత్నాలు జరిగినా.. నాయకత్వం మీద విశ్వాసం కలగకపోవడంవల్ల, సమైక్య పాలకుల కుట్రల వల్ల ఆ ప్రయత్నాలు ఫలించలేదు. 2001 వరకూ తెలంగాణలో నీరవ నిశ్శబ్దం రాజ్యమేలింది. 'ఇంకెక్కడి తెలంగాణ' అనే నిర్వేదం జనంలో అలుముకున్నది. ఆ నిర్వేదాన్ని, నిస్పృహని బద్దలు కొడుతూ 2001లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించే చారిత్రాత్మక పాత్ర నాకు లభించినందుకు నా జీవితం ధన్యమైంది.

**అహింసాయుతంగా.. శాంతియుత పంథాలో..**

అహింసాయుతంగా, శాంతియుత పంథాలో వివేకం పునాదిగా, వ్యూహాత్మకంగా సాగిన మలిదశ ఉద్యమంలోకి క్రమక్రమంగా అన్ని వర్గాలు వచ్చి చేరాయి. ఈ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మేధావులూ, విద్యావంతులూ, ఉద్యోగ ఉపాధ్యాయులూ, కవులూ, కళాకారులూ, కార్మికులూ, కర్షకులూ, విద్యార్థులూ, మహిళలూ కులమత భేదాలకు అతీతంగా, సిద్ధాంతరాద్ధాంతాలకు తావివ్వకుండా ఏకోన్ముఖులై కదిలారు. వారందరికీ నేటి దశాబ్ది ఉత్సవ సందర్భంగా సవినయంగా తలవంచి నమస్కరిస్తున్నాను. స్వరాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన త్యాగధనులైన అమరులకు హృదయపూర్వకంగా నివాళులర్పిస్తున్నాను. 2014లో అధికారంలోకి వచ్చిన నాటినుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల ఆశయాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనసా వాచా కర్మణా అంకితమైంది.

ప్రతిరంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయే ఫలితాలను సాధిస్తూ ప్రగతిపథంలో పరుగులు పెడుతున్న తెలంగాణ నేడు పదో వసంతంలో అడుగు పెట్టడం ఒక మైలురాయి. ఈ సందర్భంగా స్వరాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నేటినుంచి 21 రోజులపాటు ఈ ఉత్సవాలు వేడుకగా జరుగుతాయి. గ్రామస్థాయి నుంచి రాజధాని నగరం వరకూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని కోరుతున్నాను.అటు పోరాటంలోనూ, ఇటు ప్రగతి ప్రయాణంలోనూ ప్రజలు ప్రదర్శించిన అపూర్వమైన స్ఫూర్తినీ, అమరుల ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో చేసిన కృషినీ మననం చేసుకుందాం. దేశానికి దిక్సూచిగా నిలిచిన తెలంగాణ ప్రగతిని దశదిశలా చాటుదాం. భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకుందామన్నారు.

**ఆ ఉక్కు సంకల్పాన్ని ఏ క్షణమూ విస్మరించలేదు..**

2014 జూన్ 2న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేనొక వాగ్దానం చేశాను. తెలంగాణ రాష్ట్రాన్నిచూసి దేశం నేర్చుకొనే విధంగా, భారతదేశానికే తలమానికంగా ఉండే విధంగా తెలంగాణను తీర్చిదిద్దుతానని ఆనాడు నేను ప్రజలకు హామీ ఇచ్చాను. ఆ ఉక్కు సంకల్పాన్ని ఏ క్షణమూ విస్మరించలేదు. ఏమాత్రం చెదరనివ్వలేదు. తొమ్మిదేండ్ల అనతికాలంలోనే అనేక రంగాలలో మన తెలంగాణ దేశానికే స్ఫూర్తినిస్తున్న రాష్ట్రంగా అవతరించింది.తెలంగాణ ఉద్యమంలో ప్రజలు వ్యక్తం చేసిన ఆకాంక్షల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణమైన అవగాహన ఉంది. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వంవహించిన అనుభవం ప్రాతిపదికగా రాష్ట్ర ప్రజల ఆర్తిని ప్రతిబింబించే విధంగా మేనిఫెస్టోను రూపొందించుకొని చిత్తశుద్ధితో అమలు చేసింది.

**ఇప్పుడిది నవీన తెలంగాణ..**

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆనాటి పరిస్థితులను నేటి పరిస్థితులతో ఒకసారి బేరీజు వేసుకొని చూస్తే, మనం సాధించిన ఆశ్చర్యకరమైన విజయాలు మన కళ్ళ ముందు కదలాడుతాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ తొమ్మిదేళ్ళ వ్యవధిలో కరోనా మహమ్మారి వల్ల దాదాపు మూడేండ్ల కాలం వృధాగానే పోయింది. ఇక మిగిలిన ఆరేండ్ల స్వల్ప కాలంలోనే వాయువేగంతో రాష్ట్రం ప్రగతి శిఖరాలను అధిరోహించింది.ఇప్పుడు ఇది నవీన తెలంగాణ. నవనవోన్మేష తెలంగాణ. దేశంలో ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా తెలంగాణ మోడల్ అనే మాట మార్మోగుతున్నది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అభివృద్ధి నమూనా మన్ననలందుకుంటున్నది. అనేక సవాళ్ళు, అవరోధాల మధ్య నెమ్మదిగా ప్రారంభమైన తెలంగాణ ప్రగతి ప్రస్థానం నేడు పరుగులు తీస్తోందంటే, అందుకు అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, ప్రభుత్వోద్యోగులు, ప్రజా సహకారమే కారణమని సవినయంగా తెలియజేస్తున్నాను. అభివృద్ధిని సాధించడమేకాదు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో కూడా మన రాష్ట్రం నూతన ఒరవడిని దిద్దింది. పథకాల పట్ల నేడు దేశమంతటా ఆదరణ వ్యక్తమవుతున్నది. తెలంగాణ ప్రభుత్వ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఆచరణీయంగా నిలవడమే కాదు తెలంగాణ తరహా అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారు. మన రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులు మన పథకాలపట్ల ఆకర్షితులై, తమ రాష్ట్రాలలో కూడా వీటిని అమలు చేస్తామని ప్రకటించినప్పుడు మనకు ఎంతో గర్వంగానూ ఆనందంగానూ అనిపిస్తున్నది.' అని సీఎం కేసీఆర్ అన్నారు.



# మృత్యు శకటం

(మొదటిపేజీ తరువాయి)

తొలుత కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో మొత్తం 13 బోగీలు మరో ట్రాక్‌పై పడ్డాయి. ఆ తర్వాత కాసేపటికి పక్క ట్రాక్‌పై వస్తోన్న యశ్వంత్‌పూర్‌హౌరా ఎక్స్‌ప్రెస్ రైలు కోరమాండల్ బోగీలను ఢీకొట్టడంతో ఆ రైలులో నాలుగు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితుల సమాచారం కోసం ఎమర్జెన్సీ కంట్రోల్ రూం నెంబర్ 06782262286కు ఫోన్ చేయాలని అధికారులు తెలిపారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే.. రైల్వే అత్యవసర విభాగాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకున్నట్లుగా తెలుస్తోంది. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ చెన్నై నుంచి కోల్‌కతా వెళుతోంది. శుక్రవారం రాత్రి 7.15 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా ప్రమాద ఘటనా స్థలానికి బయల్దేరి వెళ్లారు.

ఒడిశా రాష్ట్రం బాలాసోర్ రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదం జరిగింది. మృతుల సంఖ్య పెరగొచ్చని చెబుతున్నారు అధికారులు. రెండు రైళ్లు ఒకే లైన్‌లో రావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. సిగ్నల్ లోపం కారణంగా రెండు రైళ్లు ఒకే ట్రాక్ పై వచ్చి ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు భారీగా ధ్వంసం అయింది. సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తున్నారు. 60 అంబులెన్స్ లు సేవలందిస్తున్నాయి.

**సమీక్షించిన నవీన్ పట్నాయక్**

ఈ విషాదకర ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్పందించారు. విషయం తెలిసిన వెంటనే స్పెషల్ రిలీఫ్ కమీషనర్ కంట్రోల్ రూమ్‌కు చేరుకున్న ఆయన, సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రేపు ఉదయం ఆయన సంఘటన స్థలాన్ని సందర్శించనున్నారు.

**మమత దిగ్భ్రాంతి**

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రైలులో బెంగాల్‌కు చెందిన వారు భారీగా ఉంటారని , వారి క్షేమ సమాచారం కోసం ఒడిషా ప్రభుత్వం, సౌత్ ఈస్ట్రన్ రైల్వేతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని మమత తెలిపారు. ఇప్పటికే హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 03322143526, 22535185 నెంబర్లను సంప్రదించాలని మమతా బెనర్జీ కోరారు. ఘటనాస్థలికి బెంగాల్ నుంచి అధికారులను పంపామని.. సీఎస్, ఇతర సీనియర్ అధికారులతో కలిసి సహాయక కార్యక్రమాలపై తాను వ్యక్తిగతంగా సమీక్షిస్తానని మమత వెల్లడించారు.

**ఐదు రైళ్లు రద్దు**

రైల్వే స్టేషన్ సమీపంలో ఆ తర్వాత ఐదు రైళ్లు రద్దు చేయబడ్డాయి. 5 రైళ్ల మార్గాన్ని దారి మళ్లించారు. ఈ రైలు ప్రమాదం తర్వాత రద్దు చేయబడిన రైళ్లలో పూరీ ఎక్స్‌ప్రెస్ 12837, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 12863, సంత్రాగచ్చి పూరి స్పెషల్ 02837, షాలిమార్ సంబల్‌పూర్ 20831, చెన్నై మెయిల్ 12839 ఉన్నాయి. మరోవైపు, ఈ రైలు ప్రమాదం తర్వాత, తూర్పు రైల్వే ఇచ్చిన సమాచారం ప్రకారం సీల్దాపూరీ దురంతో ఎక్స్‌ప్రెస్ జూన్ 2 రాత్రి 8 గంటలకు సీల్దా నుంచి బయలుదేరింది.

### మోడీ దిగ్భ్రాంతి

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన వారి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. "ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంతో కలత చెందాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి. రైల్వే మంత్రితో మాట్లాడి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. బాధితులకు అన్ని విధాలా సహాయం అందజేస్తున్నాము" అని ప్రధాని ట్వీట్ చేశారు.

### అమిత్ షా సంతాపం

ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంతాపం తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం ఇప్పటికే ప్రమాద స్థలానికి చేరుకుందని...ఇతర బృందాలు కూడా రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు.

## అతడిని ఇప్పుడే సచిన్, కోహ్లీతో

# పోల్చడం సరికాదు

ఈ ఏడాది భారత జట్టు ఓపెనర్ శుభ్‌మన్ గిల్పరుగుల వరద పారిస్తున్నాడు. ఫార్మాట్ ఏదైనా తన బ్యాట్ పవర్ చూపిస్తున్నాడు. మరే క్రికెటర్‌కు సాధ్యం కానీ రీతిలో ఒకే ఏడాది టెస్టు, వన్డే, టీ20, ఐపీఎల్‌లో శతకాలు బాదాడు. దాంతో, ఈ యంగ్ ఓపెనర్‌ను మాజీలు ఆకాశానికెత్తేస్తున్నారు. 'ఫ్యూచర్ స్టార్' అని, 'యంగ్ కోహ్లీ' అని.. ఇలా రకరకాలుగా అతడిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి అతడిని భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్‌తో పోలుస్తున్నారు. అయితే.. గిల్‌ను సచిన్, విరాట్ కోహ్లీవంటి దిగ్గజ క్రికెటర్లతో పోల్చడం సరికాదని టీమిండియా మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ అభిప్రాయపడ్డాడు.

పదహారో సీజన్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ మెంటార్‌గా ఉన్న కిర్‌స్టెన్, గిల్‌ను చాలా దగ్గరగా చూశాడు. అందుకనే అతను ఈ మాట అన్నాడు. 'శుభ్‌మన్‌కు అపారమైన నైపుణ్యం ఉంది. ప్రపంచంలోనే ఉత్తమ క్రికెటర్లతో తన పేరు ఉండాలని గిల్ అనుకుంటున్నాడు. అయితే.. అతడిని ఇప్పుడిప్పుడే ఆల్‌టైమ్ గ్రేట్ క్రికెటర్లు సచిన్, కోహ్లీతో పోల్చడం తొందరపాటే అవుతుంది. ఎందుకంటే.. గిల్ అంతర్జాతీయ కెరీర్ ఈమధ్యే మొదలైంది. రాబోయే రోజుల్లో మూడు ఫార్మాట్లలో అతను ఎలా రాణిస్తాడు అనేది కీలకం కానుంది. అప్పుడే అతడిపై ఒక నిర్ణయానికి రాగలం' అని కిర్‌స్టెన్ వెల్లడించాడు. అంతేకాదు. శుభ్‌మన్‌కు కెప్టెన్ అయ్యే సత్తా ఉందని, అతడు ఆటను చాలా బాగా అర్థం చేసుకుంటాడని అన్నాడు. కిర్‌స్టన్ కోచ్‌గా ఉన్నప్పుడే 2011లో ఎంస్ ధోనీ సేన వరల్డ్ కప్ గెలిచిన విషయం తెలిసిందే.



**గిల్ శతకాల జోరు**

ఈఏడాది ప్రారంభం నుంచి శుభ్‌మన్ గిల్ దూకుడు మొదలైంది. మొదట వన్డేల్లో శ్రీలంకపై సెంచరీ, ఆ తర్వాత డబుల్ సెంచరీ బాదాడు. ఆ తర్వాతి సిరీస్‌లో న్యూజిలాండ్‌పై టీ290లో శతకం సాధించాడు. బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాపై మూడంకెల స్కోర్ చేశాడు. దాంతో, ఒకే ఏడాది మూడు ఫార్మాట్లలో సెంచరీ కొట్టి రికార్డు సృష్టించాడు. కెరీర్‌లోనే భీకర ఫామ్‌లో ఉన్న ఈ ఓపెనర్ ఐపీఎల్‌లోనూ చెలరేగాడు. ఏకంగా మూడు సెంచరీలు బాది తనలో పరుగుల దాహం తగ్గలేదని నిరూపించాడు. అంతేకాదు ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. దాంతో, ఓవల్ వేదికగా జూన్ 7న మొదలయ్యే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో గిల్‌పై అంచనాలు ఎక్కువయ్యాయి. అతడు ఐపీఎల్ ఫామ్‌ను కొనసాగించాలని కెప్టెన్ రోహిత్ శర్మతో సహా భారత క్రికెట్ అభిమానులంతా కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ యంగ్‌స్టర్ ఖాతాలో రెండు టెస్టు సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో 4 శతకాలు, టీ20లో ఒక సెంచరీ ఉంది. సచిన్ ఖాతాలో 100 అంతర్జాతీయ శతకాలు ఉన్నాయి. కోహ్లీ 75 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు.



# కేసీఆర్ పదేళ్ల పాలన..

# దేశానికే నమూనా

## బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్

### -చిట్కుల్ లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు





**పటాన్ చెరు-విశాలభారతి**

ముఖ్యమంత్రి కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే నమూనాగా నిలిచిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నీలం మధు పాల్గొని మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లలో వందేళ్ళ అభివృద్ధికి బాట వేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. తెలంగాణలోని ప్రతి పల్లె, తండా, గూడెం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్నాయని అన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని నీలం మది ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు కృష్ణ, ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్, మాజీ నీటిసంఘం అధ్యక్షులు చాకలి వెంకటేశ్, శ్రీను, కృష్ణ, శ్రీను, ఆశ వర్కర్లు, ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన

# గోదావరి అంజిరెడ్డి



**పటాన్ చెరు-విశాలభారతి**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బిజెపి మహిళా మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రామచంద్రాపురం పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవనీయులు శ్రీ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బిజెపి ముఖ్య పాత్ర పోషించిందని గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చింది మేమే అంటూ చెప్పుకునే టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, బిఎంఎస్ శ్రీనివాస్, రవికుమార్, ప్రహ్లాద్, జైపాల్ రెడ్డి, నారాయణ, రాంబాబు, భూపాల్ రెడ్డి, మల్లేష్, రవీంద్ర గౌడ్ రంగారెడ్డి బాబ్జి, ఎల్లారెడ్డి, రాజేష్, ప్రభాకర్ చారి, నందారెడ్డి, రాములు యాదవ్, బాబ్జి, ఎల్లారెడ్డి, పద్మారావు, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఇచ్చింది

# కాంగ్రెస్ పార్టీయే

- 60 ఏళ్ల ఆకాంక్షలు నెరవేర్చింది సోనియాగాంధీ
- కాంగ్రెస్ పార్టీ నేతలు గాలి అనిల్ కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు-విశాల భారతి**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని, తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ దేనిని టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, పటాన్ చెరు ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పటాన్ చెరు పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతీయ జెండాలను ఆవిష్కరించి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్, గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు, సోనియాగాంధీ చెరువుతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, క్రిష్ణ, నర్సింగ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, గోపాల్ యాదవ్, జనాభాయి, నాగేందర్ గౌడ్, అంజి రెడ్డి, గోవర్ధన్ గౌడ్, శ్రీనివాస్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్స్ ఎల్ రవీందర్, జైపాల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్స్ ఈశ్వర్ సింగ్, శ్రీనివాస్, మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, నాయకులు శ్రీహరి, రాజిరెడ్డి, భుజంగారెడ్డి, రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, ఎం రాజశేఖర్, అశోక్, సందీప్, విక్రమ్, మహిళా నాయకులు జయమ్మ, శోభక్రిష్ణ రెడ్డి, పావని రవీందర్, శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఐఎస్ఓ సర్టిఫికెట్ అందుకున్న నీలం మధు

- హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అందజేత

**పటాన్ చెరు-విశాలభారతి**

పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలిచింది. పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు, ఉత్తమ పనితీరుకు గాను ఐఎస్ఓ సర్టిఫికేషన్ కు చిట్కుల్ గ్రామపంచాయతీ ఎంపికైంది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐఎస్ఓ సర్టిఫికెట్ కు ఎంపికైన పటాన్ చెరు మండలంలోని చిట్కుల్, కర్దనూర్, రామేశ్వరం బండ గ్రామపంచాయతీలకు ఈ కార్యక్రమంలో హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా ఐఎస్ఓ 90012015 పత్రాలను ఆయా గ్రామాల సర్పంచ్లకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా చిట్కుల్ సర్పంచ్ నీలం మధు జిల్లా కలెక్టర్ శరత్, జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ సమక్షంలో హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా ఐఎస్ఓ పత్రాన్ని అందుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతో ఐఎస్ఓ సర్టిఫికెట్ అందుకోవడం సాధ్యమైందన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు కృష్ణ, మురళీ, వెంకటేశ్, ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్, మాజీ నిటి సంఘం చాకలి వెంకటేశ్, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## 'ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు'

**విశాలభారతి - ఇబ్రహీంపట్నం :**

సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా తుర్కయంజాల్ రైతుసేవా సహకార బ్యాంకులో జాతీయ జెండాను సత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించేందుకు 21రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ నేతృత్వంలో సస్యశ్యామలంగా వెలుగొందుతోందని, 24గంటల విద్యుత్‌తో రైతులకు ఎంతో మేలు చేశారని పేర్కొన్నారు. సీఎం అయ్యాక తెలంగాణ దశ, దిశ మారిపోయిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం అట్టడుగు వర్గాలకు అందుతుండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సంఘ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వై.రాందాస్, ప్రమీల రాణి, సంఘ సభ్యులు కందాడ లక్ష్మారెడ్డి, బలదేవరెడ్డి పాల్గొన్నారు.

# ప్రగతికి ప్రతీక పటాన్ చెరు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అంగరంగ వైభవంగా అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు-విశాలభారతి**

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రతి పేదవాడి సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 13 సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణను నేడు బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడంతో పాటు దేశంలోని అగ్రగామిగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. 9 ఏళ్ల పరిపాలనా కాలంలో పటాన్ చెరు రూపురేఖలు మార్చడంతో పాటు ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడం జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు సాధించాయని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలలో ప్రధానమైన బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ పనులు పూర్తి చేయడంతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం సైతం త్వరలోనే ప్రారంభించిపకోనున్నట్లు తెలిపారు. సొంతింటి కలలు సాకారం చేయాలన్న లక్ష్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను సైతం ప్రజలకు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, డిప్యూటీ కమిషనర్ బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, రామచంద్రపురం డివిజన్ అధ్యక్షులు గోవింద్, పటాన్ చెరు పట్టణ అధ్యక్షులు అఫ్జల్, వివిధ శాఖల అధికారులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గీతంలో క్యాంపస్ జిమ్ ప్రారంభం

**పటాన్‌చెరు-విశాలభారతి**

గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంపస్ జిమ్ ను ప్రోవీసీ (క్యాంపస్ లైఫ్) డాక్టర్ వై.గౌతమరావు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరానికి, దాని ఫిట్నెస్ కోసం విద్యార్థులు, అధ్యాపకులకు జిమ్ అవసరమని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యవంతమైన మనస్సు, శరీర వికాసానికి ఇది ఎంతో అవసరమని, ప్రతిరోజూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. క్యాంపస్ జిమ్ ఖరీదైన ట్రెడ్ మిల్స్ తో సహా ఆధునిక పరికరాలను అమర్చారు. వ్యాయామశాల షెడ్యూలు ప్రకారం విద్యార్థులు దీనిని వినియోగించుకోచ్చని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ వినయ్ కుమార్ అప్పరాజు, స్పోర్ట్స్ డైరెక్టర్ అరుణ్ కార్తీక్, మానవ వనరుల విభాగం డైరెక్టర్ ఆర్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవుల సంక్షేమానికి కృషి

## ఇస్నాపూర్ లో నూతన చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

క్రైస్తవ సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని నాగార్జున కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన న్యూ లైఫ్ చర్చి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రైస్తవుల స్మశాన వాటిక కోసం ఐనోలు గ్రామ శివారులో భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**పాల్గొన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.**

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిజామాబాద్ జిల్లాలో మంత్రులు ఎమ్మెల్యేల ఎమ్మెల్సీల మధ్య అట్టహాసంగా జరిగింది. నేపథ్యంలో జిల్లా కేంద్రంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. రూరల్ ఎమ్మెల్యే టిఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, పియుసి చైర్మన్ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి. ఆయా శాఖల్లో ప్రతిభను కనబరిచిన అధికారులకు మంత్రి వేముల ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం రూరల్ నియోజకవర్గం లోని డిచ్పల్లి మండలం మానవతా సదన్ లో అనాధ పిల్లలు చేసిన గాజులు, ఫెస్టివల్ ఐటమ్స్, చేతితో చేసిన సామాగ్రిని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో పాటు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి పరిశీలించారు. అనాధ పిల్లలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పండ్లు,దుస్తులను వారు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న సెవెంత్ బెటాలియన్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లు హాజరై అక్కడ పోలీసుల వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కృషి, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా, 2014 సంవత్సరంలో తెలంగాణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సెక్టార్ ఓపెన్ చేస్తున్న ఉద్యోగులు, ప్రజలు ఏకమై దాదాపు 42 రోజులు రాష్ట్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఉప్పొంగించారు. దాంతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి జూన్ 2 2014లో తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లు ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందంటే ఎందరో మహానుభావుల ఆత్మ బలిదానాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 21 రోజుల పాటు నిర్వహిస్తామని చివరి రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి వేడుకలు ముగుస్తాయని పేర్కొన్నారు.





# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**విశాలభారతి - ఇబ్రహీంపట్నం :** సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా తుర్కయంజాల్ రైతుసేవా సహకార బ్యాంకులో జాతీయ జెండాను సత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు 21రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సస్యశ్యామలంగా వెలుగొందుతోందని, 24గంటల నిరంతర విద్యుత్‌తో రైతులకు ఎంతో మేలు చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణ దశ, దిశ మారిపోయిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం అట్టడుగు వర్గాలకు అందుతుండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, సంఘ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంఘ సెక్రటరీ వై.రాందాస్, ప్రమీల రాణి, సంఘ సభ్యులు కందాడ లక్ష్మారెడ్డి, బలదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నలుగురి చెరలో బందీ



**హైదరాబాద్ - విశాల భారతి** ‘‘తెలంగాణ అభివృద్ధి కోసం గత 9 ఏళ్లలో కేంద్రం 4 లక్షల కోట్ల రూపాయిలకుపైగా కేటాయించింది. 4 కోట్ల మంది ప్రజల కోసం ఆ డబ్బును కేటాయిస్తే నలుగురు దోచుకుంటున్నరు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులతోపాటు, చేసిన అభివృద్ధి పై చర్చకు రమ్మంటే.. రాకుండా కేసీఆర్ పారిపోతున్నడు. బీజేపీ ధాటికి తట్టుకోలేక టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చుకుని దేశమ్మీద పడ్డారు‘‘అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ మూర్ఖత్వ పాలనలో తెలంగాణ అధోగతి పాలైందన్నారు. ఏ వర్గాన్ని కదిలించినా కష్టాలు, కన్నీళ్లే కారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ బంగారమైతే అన్ని వర్గాలు అసంత్రుప్తితో ఎందుకున్నాయో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ జెండాను ఆవిష్కరిస్తూ తెలంగాణ సాధన కోసం బీజేపీ చేసిన పోరాటాలను, అమరుల బలిదానాలను స్మరించుకున్నారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి, జి.వివేక్, తమిళనాడు సహ ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీలు బూర నర్సయ్యగౌడ్, రవీంద్రనాయక్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, అధికార ప్రతినిధులు సీహెచ్.విఠల్, ఎన్వీ సుభాష్, రాణిరుద్రమదేవి, జె.సంగప్ప తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ ఉద్యమకారులను స్మరించుకుంటూ, తెలంగాణ సాధన కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు చేసింది. తెలంగాణ కోసం ఎంతోమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకుంటుంటే... ‘‘మీరు ఆత్మహత్య చేసుకోవద్దు. తెలంగాణ కల సాకారం చేస్తాం.‘‘అంటూ సుష్మస్వరాజ్ పార్లమెంట్ వేదికగా చెప్పడమే కాక తెలంగాణ బిల్లుకు మద్దతు ప్రకటించింది. పాతికేళ్ల క్రితమే ఒక ఓటు రెండు రాష్ట్రాల పేరుతో కాకినాడ తీర్మానం చేసిన విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి. 4 కోట్ల మంది ప్రజల ఆకాంక్షతో ఏర్పడ్డ తెలంగాణను అభివృద్ధి చేసేందుకు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోంది. తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందోంటే కేంద్రం ఇచ్చిన నిధులతోనే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తెలంగాణ ప్రజలు అంతో ఇంతో బాగున్నారంటే మోదీ అమలు చేస్తున్న పథకాలే కారణం. రామగుండం ఫ్యాక్టరీ కోసం 6 వేల 338 కోట్లు, జాతీయ రహదారుల కోసం 1.10 లక్షల కోట్లు, ధాన్యం కొనుగోళ్ల కోసం లక్ష కోట్లకుపైగా చెల్లించాం. మొత్తంగా 4 కోట్ల ప్రజల కోసం 9 ఏళ్లలో 4 లక్షల కోట్లు కేటాయించింది. తెలంగాణలో సంపదను స్రుష్టించేందుకు లక్షల కోట్లు కేటాయిస్తుంటే... రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదు. కేంద్ర పథకాలను అమలు చేయడం లేదు.

# నాకు సగం.. నీకు సగం..?


**అంతా నా ఇష్టం.. అంటున్న అధికారి**
**కార్యదర్శులకు సెలవులు.. ఆయనకు ఆదాయం**
**ఇష్టానుసారంగా సెలవులకు తెరలేపిన వైనం**
**కార్యదర్శుల సెలవుల పట్ల విస్మయం**
**వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు**




**మోతె - విశాలభారతి:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పనులు తదితర కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక అధికారి ఉండేలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా గతంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు తోడు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9500 మందిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నియామకం చేపట్టింది. దీంతో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక్కడి వరకు బానే ఉన్నప్పటికీ మోతె మండలంలో ఒక మండల స్థాయి అధికారి తీరు వలన రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన ఫలాలు ప్రజలకు దూరమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్ స్థాయి ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఇప్పటివరకు ఆ మండలంలో పనిచేస్తున్న పలువురు పంచాయతీ కార్యదర్శులకు ఇష్టారాజ్యంగా సెలవులు ఇస్తూ ఓ అధికారి అక్రమాలకు తెర లేపాడు. పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఉన్నత ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం అధికారికి ఒక ఆదాయం వనరుగా మారింది. ఎవరైతే కార్యదర్శులు సెలవులు కావాలని అడుగుతారో అదే అదనుగా భావించిన అధికారి వచ్చిన జీతం చెరిసగం అయితేనే సెలవులు మంజూరు చేస్తానంటూ అక్రమాలకు తెరలేపినట్లు సమాచారం. దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది కార్యదర్శులు ఆయన చూపిన బాటలోనే నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి వారం దాటి సెలవులు తీసుకోవాలనుకుంటే జిల్లా పంచాయతీ అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ ఈ మండలంలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా మండల పంచాయతీ అధికారి తీరు కనబడుతుంది. వాస్తవానికి కొంతమంది కార్యదర్శులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకున్నప్పటికీ, అనారోగ్య కారణంగా దీర్ఘకాలిక సెలవులు కావాలని కోరుతూ కొంతమంది జిల్లా పంచాయతీ అధికారికి దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. మరి కొంతమంది మండల పంచాయతీ అధికారి మాట ప్రకారం వారంలో ఒకరోజు లేదా ఉన్నతాధికారుల నుండి ఒత్తిడి ఉన్నప్పుడు వారిని కార్యాలయానికి పిలిపించుకొని హడావుడిగా నామమాత్రంగా పనులు చేయిస్తూ కాలం వెళ్లదీస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా వారానికి ఒక రోజు హాజరయ్యే వారి దగ్గర నుండి వారి నెల వారి వేతనంలో సదరు ఫిఫ్టీ, ఫిఫ్టీ అంటూ డిమాండ్ చేసి తీసుకోవడం ద్వారా ఆ అధికారికి అదనపు ఆదాయం సమకూరుతుందని పలువురు ఆ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులే గుసగుసలాడుతున్నారు. సదరు మండల పంచాయతీ అధికారి ఆయనకు నచ్చిన పంచాయతీ కార్యదర్శులకు సెలవులు మంజూరు చేసే విషయంలో చాలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ముందుగా ఒక వారం రోజులు అంటూ సెలవులు పెట్టించడం వారం గడిచాక రిజిస్టర్లలో సంతకాలు చేయించడం తదనంతరం మరో వారం రోజులు సెలవులు పెట్టించడం పరిపాటిగా మారింది. ఈ విధంగా చేయడం వలన అటు ఉన్నతాధికారుల నుండి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. కానీ ఆయా గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం పంచాయతీ కార్యదర్శులు కలుసుకోవడం చాలా కష్టంగా ఉందని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పంచాయతీ కార్యదర్శులు సెలవులు కాస్త ఆ అధికారికి అదనపు ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. అది కూడా మండల పంచాయతీ అధికారికి నచ్చితే వారానికి ఒకరోజు వచ్చి పోతే చాలు అనే ఉచిత సలహాలు ఇస్తూ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలుస్తుంది. అది కూడా ఆయనకు నచ్చిన వారికి ఒకలాగా నచ్చని వారిని మాత్రం మీకు సెలవులు లేవంటూ హుకుం జారీ చేయడం ఆయనకు సాటి లేరు మరి ఎవరు అనే విధంగా వ్యవహరిస్తున్నట్లు మహాటంగానే వినిపిస్తుంది. మండలంలో ఒకేసారి ఎక్కువమంది సెలవులు తీసుకోవడం కారణంగా ఇతరుల మీద అధిక భారం పడి వారు ఆందోళన గురవుతున్న సందర్భాలు అనేక ఉన్నాయి. తమ బాస్ కు ఎదురు చెప్పలేక, అధిక భారం మోయలేక ఆందోళన చెందుతున్నారు. అప్రకటి సెలవుల విషయంలో నేనే రాజు నేనే మంత్రి అనే చందంగా మండల పంచాయతీ అధికారి వ్యవహరిస్తున్నట్లు ఆ శాఖలో పని చేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. కానీ దజన్ల కొద్ది పంచాయతీ సెక్రటరీలు సెలవులు పెడుతుండడంతో పాలన కుంటుపడుతుందని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో కూలీలకు ముమ్మరంగా పనులు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఆ అధికారి మాత్రం నాకేంటి సంబంధం ఉన్నట్లుగా ఆయనకి ఇష్టం ఉన్నవారికి ఇష్టం వచ్చిన రీతిలో సెలవులు మంజూరు చేయడం వెనక మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తమకు పని భారం ఎక్కువ అవుతుందని సమీక్ష సమావేశాలలో సదరు అధికారికి విన్నవించుకుంటే మీరు కూడా సెలవు పెట్టుకోండని ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం. ఉద్యోగాలు ఉన్నవారు సెలవులు పెట్టి పెద్ద ఉద్యోగం కోసం పాకులాడుతుంటే అసలు ఉద్యోగం లేని నిరుద్యోగుల పరిస్థితి ఏంటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇష్టా రీతిన పెట్టే సెలవులు, వారికి సహకరించే సదరు అధికారిపై తగు చర్యలు తీసుకొని మండలానికి పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే చిన్నయ్య లైంగికంగా వేధిస్తున్నాడు

**ఢిల్లీ తెలంగాణ భవన్‌లో సెహ్జల్ అనే యువతి ఆత్మహత్యాయత్నం**



**న్యూఢిల్లీ - విశాల భారతి :** తెలంగాణ ప్రభుత్వం అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు నిర్వహిస్తున్న తరుణంలో తెలంగాణ భవన్‌లో సెహ్జల్ అనే యువతి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఆరోపించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ పార్కింగ్ దగ్గర బాధితురాలు విషం తాగింది. ఆమెను వెంటనే తెలంగాణ భవన్ సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సెహ్జల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే చిన్నయ్య తనను ఆర్థికంగా, మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడని 2 రోజుల క్రితం ఎన్‌హెచ్‌ఆర్‌సీ జాతీయ మహిళా కమిషన్‌ను బాధితురాలు కలిసింది. ఎమ్మెల్యే అనుచరులు తన ఫొటోలను మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యే, అతని అనుచరుల వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సెహ్జల్ లేఖలో వెల్లడించింది. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపింది. తన చావు తర్వాత అయినా తన కుటుంబానికి న్యాయం జరుగుతుందని లేఖలో సెహ్జల్ ఆశాభావం వ్యక్తం చేసింది.తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు సందర్భంగా సెహ్జల్ తెలంగాణ భవన్‌కు వచ్చింది. గతంలో బాధితురాలు హైదరాబాద్‌లోనూ ఆత్మహత్యాయత్నం చేసింది. లైంగిక వేధింపులకు పాల్పడిన దుర్గం చిన్నయ్యపై చట్టరిత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ నాలుగు రోజుల క్రితం సెహ్జల్ ఢిల్లీకి వచ్చింది. మొదటి రోజు కొత్త పార్లమెంట్ భవనం ముందు నిరసన చేపట్టింది. ఆ తర్వాత జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. మరుసటి రోజు జంతర్ మంతర్ వద్ద.. నిన్న (గురువారం) ఇండియాగేట్ వద్ద నిరసన తెలిపింది. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపిస్తూ.. ఈ రోజు ఆత్మహత్యాయత్నం చేసింది.

# ప్రభుత్వ దవాఖానాలో పండ్ల పంపిణీ



**నల్గొండ - విశాలభారతి :** విప్లవోద్యమ నాయకురాలు హంస ఫౌండేషన్ ఛైర్మెన్ బడుగుబలహీన వర్గాలకోసం పోరాడుతున్న చెరుకు లక్ష్మక్క పుట్టినరోజు సందర్భంగా టిఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి మురళీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి పండ్లపంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకురాలు తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తను చేసిన కృషి మరువలేము అన్నారు. చెరుకు లక్ష్మిక్క ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టి యస్ యు విద్యార్థి సంఘం నాయకులు జిల్లా నాయకులు కత్తుల జై చందర్ మహమ్మద్ సోహెల్ అఖిల్ రాజశేఖర్ మహేష్ సతీష్ ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితులున్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన పిల్లి



**నల్గొండ - విశాలభారతి :** నల్లగొండ పట్టణం పరిధిలో పెద్దబండ కి చెందిన మచ్చ అశోక్ యాదవ్ నివాసంలో రేణుక ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో, నల్లగొండ పట్టణం పరిధికి చెందిన దుప్పలపల్లి రమేష్ యాదవ్ లక్ష్మి చిన్నారులు గాయత్రి, ధృవీక ల నూతన పట్టు వస్త్రాలంకరణం మహోత్సవ కార్యక్రమానికి గార్డెన్స్ కు హాజరై గార్ చిన్నారులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కే ఎస్. ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ ఆవిష్కరించారు.

# అమరవీరులు కలలుగన్న తెలంగాణ రాలేదు

**తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



**హైదరాబాద్ - విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ఒక చరిత్రని.. ఆ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అనుకూలంగా తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ విద్యార్థులు, యువత, అమరవీరులు కలలుగన్న సమసమాజం రాలేదని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. '' 1969 తెలంగాణ ఉద్యమ సందర్భంలో మేము యువకులుగా ఉన్నాం. ఆనాడు యువకులుగా ఉన్న విద్యార్థులు తుపాకులకు ఎదురొడ్డి పోరాటం చేసి అమరులయ్యారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం రావడం లేదని యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీస్ కిష్టయ్య, శ్రీకాంతా చారి వంటి వారు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నది ఏమిటి అనేది అందరూ ఆలోచించాలి. ప్రతి వ్యక్తి కోరుకున్నది కడుపునిండా అన్నం, ప్రతి ఇంటికి ఉద్యోగం, ఆర్థికంగా బాగుండాలని పోరాటం చేశారు. వారి కలలు నెరవేరలేదు'' కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అసలే అభివృద్ధి జరగలేదా? అంటే కొంత జరిగిందని.. కానీ ఏది జరగాలో అది జరగలేదన్నారు. పాత సచివాలయాన్ని కూల్చి కొత్త సచివాలయాన్ని కట్టే ముందు.. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చామా? యువత ఎందుకు పోరాటాలు చేశారు? అని ఆలోచించాల్సిన అవసరముందన్నారు. ప్రొఫెసర్ కోదండరామ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన సకల జనుల సమ్మెలో ప్రతి వ్యక్తి పాల్గొని రాష్ట్రాన్ని స్తంభింపజేశారని, ఆ తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. "తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం చేసిన పనులను బేరీజు వేస్తున్నాం. ఇష్టారాజ్యంగా ధరలు పెంచడం, ఖజానాను ఖాళీ చేయడం, జీతాలు ఇవ్వలేని పరిస్థితి వంటివి చూస్తున్నాం. ప్రభుత్వంలో ఉద్యోగాలు చేసుకుంటున్న బడుగు, బలహీనవర్గాలకు చెందిన ప్రతి వ్యక్తి తనకు ఏరోజు జీతం వస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ రాష్ట్రం రావాల్సిన అవసరమున్నది. ఈ దుష్టపాలన పోవాలి. అమరవీరుల సాక్షిగా యువత, ప్రజలు ఆలోచించాలి. సమస్యలపై ఎవరైనా నోరెత్తితే పోలీసులు కేసులు పెడుతున్నారు. వీటికి స్వస్తి పలకాల్సిన అవసరమున్నది. ప్రజలు స్పష్టంగా తెలుసుకున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు సరైన సమాధానం చెబుతారు'' అని కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, సామభూపాల్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్య యాదవ్, అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు నెల్లూరి దుర్గాప్రసాద్, సూర్యదేవర లత, మీడియా వ్యవహారాల కోఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సాయి తులసి, పెద్దోజు రవీంద్రాచారి, మూతినేని సైదేశ్వర్ రావు, సంధ్యపోగు రాజశేఖర్, మందూరి సాంబశివరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు కె. వెంకట రాములు, అన్నపూర్ణ, టీఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.కె. బోస్, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరామచందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, జివిజి నాయుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎ.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి కేంద్రం గిఫ్ట్

- **పోలవరానికి భారీగా నిధులు**
- **17 వేల కోట్లు మంజూరు చేయనున్న మోడీ సర్కారు**
- **జగన్‌పై విమర్శలు చేసే చాన్స్ ఇక ఉండదా?**

**విశాలభారతి:** పోలవరం ప్రాజెక్ట్ ని జాతీయ ప్రాజెక్ట్ గా డిక్లేర్ చేసిన తరువాత హిస్టరీలో ఎన్నడూ రానటువంటి అతి పెద్ద మొత్తాన్ని కేంద్రం ఉదారంగా రిలీజ్ చేయబోతోంది.అడహాక్ నిధుల పేరుతో 17 వేల 144 కోట్ల రూపాయల నిధులను కేంద్రం రిలీజ్ చేసేందుకు అంగీకరించింది.ఇప్పటిదాకా అంటే గత తొమ్మిదేళ్లలో కేంద్రం నుంచి పోలవరానికి వచ్చిన రీ అంబర్స్ మెంట్ మొత్తం దాదాపుగా పదిహేను వేల కోట్ల రూపాయలు ఉండొచ్చేమో.

**కేంద్ర జలవనరులశాఖ అంగీకారం**

ఇపుడు దాన్ని మించిన సాయం ఏకమొత్తంగా కేంద్రం రిలీజ్ చేయనుంది అంటే నిజంగా పోలవరానికి వరంగానే భావించాలి.ఈ నిధులను విడుదల చేయడానికి కేంద్ర జల వనరుల శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.అదే టైంలో ఈ ప్రాజెక్టుకు నిధుల బదిలీని వేగంగా అందేఆ చూస్తూ రానున్న రోజుల్లో కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ అవసరమైన ఉత్తర్వులను విడుదల చేయనుందని తెలుస్తోంది.



**పునరావాసాలకు ప్యాకేజీ..**

పోలవరం విషయంలో భారీ ప్రాజెక్ట్ ఇది.అందువల్ల పునరావాస ప్యాకేజి పెద్ద మొత్తంలో అవుతుంది. ముందుగా ఫేజ్ వన్ అంటూ 41.15 మీటర్ల ఎత్తులో కడతారు. అక్కడికి ఖాళీ చేసిన పునరావాసాలకు ప్యాకేజి ఇవ్వడంతో తొలి దశలో నీటిని విడుదల చేయడం జరుగుతుంది అని అధికార వర్గాలు చెబుతున్నారు.ఆ తరువాత ఫేజ్ టూ లో 45.72 మీటర్ల ఎత్తుతో పూర్తి చేస్తారు అని అంటున్నారు.అయితే పోలవరం ఎత్తు విషయంలో కేంద్రం తో వైసీపీ రాజీపడి ఈ నిధులను తెస్తోందని ప్రచారం సాగుతోంది. మరి దీనికి కేంద్రం నుంచి కరెక్ట్ గా క్లారిటీ వస్తే బాగుంటుంది. ఏది ఏమైనా ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఇంత పెద్ద ఎత్తున నిధులు రావడం అంటే ఏపీకి అది శుభ సూచకమే అని చెప్పాలి. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే ఏపీకి అది జీవనాడిగా ఉంటుంది. అటు గోదావరి డెల్టాఇటు కోస్తా జిల్లాలతో పాటు విశాఖకు తాగు పారిశ్రామిక అవసరాలకు నీరు అందించే బృహత్త ప్రాజెక్ట్ గా పోలవరం ఉండబోతోంది.ఏది ఏమైనా కేంద్రం ఈ విషయంలో సానుకూలంగా స్పందించడం మాత్రం ఆనందకరం అని అంటున్నారు.మొత్తానికి జగన్ కి మోడీ ఖుషీ చేసేలా నిధులను మంజూరు

## జగన్‌కు రాజకీయంగా లాభం


**చంద్రబాబు అయిదేళ టెర్మ్, జగన్ నాలుగేళ్ళ టెర్మ్ పూర్తి అయ్యాక కేంద్రం ఇంతటి ఉదారత చూపించడం విశేషం.పోలవరం ప్రాజెక్టుకు నిధుల అడ్డంకే ప్రధాన సమస్యగా ఉంటూ వచ్చింది.కేంద్రం సహకరించడంలేదు అని అంతా విమర్శలు కూడా సంధిస్తూ వచ్చారు. ఇపుడు చూస్తే కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకుంది అని చెప్పవచ్చు.అదే టైం లో ఏపీ ప్రభుత్వం కూడా పోలవరం ప్రాజెక్ట్ విషయంలో కేంద్రం వైపు చూడాల్సిన వసరం లేదువేరే ఎవరినీ నిందించాల్సిన పని అంతకంటే లేదు.ఇపుడు పోలవరం ప్రాజెక్ట్ ని సత్వరమే పూర్తి చేసి నీటిని విడుదల చేయడానికి రాష్ట్రం తన చొరవను కమిట్మెంట్ ని చూపించాల్సి ఉంది. మరో వైపు చూస్తే ఈ ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తున్నారు అన్న విమర్శలు వస్తున్నాయి.దాన్ని గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహా మంత్రులు కీలక అధికారులు ఖండించారు.ఏ పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం చేయలన్నా దశల వారీగానే చేపడతారు.**

# బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల్లో నిరాశ

## సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**కోదాడ, విశాలభారతి :** అమరుల త్యాగాలను గుర్తించి నాడు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ అంటూ ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన ఘనత సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. నేడు రాష్ట్రంలో పరిపాలిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు నిరాశ, నిస్పృహలో ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం వందల మంది విద్యార్థులు ప్రాణాలు త్యాగం చేశారని విద్యార్థుల పాలిట శాపంగా బిఆర్ఎస్ పార్టీ మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రీ సుబ్బారావు, లంకెల నిరంజన్ రెడ్డి, పిడతల శ్రీను, కంపాటి శ్రీను, బాగ్దాద్, శమి, రజనీకాంత్, ధావల్, దాదావలి, తదితరులు పాల్గొన్నారు.



గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించి నిరసన తెలుపుతున్న గంగపుత్ర చైతన్య సమితి ప్రతినిధులు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుడు పొట్టి గారి రమేష్ ఫోటోకు నివాళులర్పించారు. అనంతరం చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగలి పల్లి శంకర్ మాట్లాడుతూ పొట్టి గారి రమేష్ ఆశయాలను తుంగలో తొక్కి గంగపుత్రుల పైన దాడులకు కులవృత్తి దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం ఉసిగొల్పుతోందని మండిపడ్డారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..

## ఉస్మానియా విద్యార్థి జేఏసీ చైర్మన్ మిడతనపల్లి విజయ్...

## దశాబ్ది ఉత్సవాలు బహిష్కరిస్తూ నల్ల జెండాలు, నల్ల బెలూన్లతో నిరసన...



**ఓయూ,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో శుక్రవారం నల్లజెండాలు, నల్లబెల్లలతో విద్యార్థి జేఏసీ నిరసన తెలిపింది. నిరసన తెలిపిన విద్యార్థి జేఏసీ నాయకులను ఓయూ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం ఉస్మానియా విద్యార్థి జేఏసీ చైర్మన్ మిడతనపల్లి విజయ్ మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అన్ని విద్యార్థి సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నిర్ణయం తీసుకొని మా నిరసన తెలియజేశామని చెప్పారు. తెలంగాణ విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం.. కల్వకుంట్ల కుటుంబ దోపిడీకి గురై అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని, ముఖ్యమంత్రి కేసిఆర్ దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బ్రతుకు తెలంగాణ కావాలని ప్రజలు కోరుకుంటుంటే బార్ల తెలంగాణగా మార్చారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి దశాబ్ది ఉత్సవాలను విరమించుకొని ప్రగతి తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. లేనిపక్షంలో త్వరలోనే అన్ని విద్యార్థి సంఘాలు కలిసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి విద్యార్థి గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తామని హెచ్చరించారు.

# నేటి నుండి బడిబాట

## బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు సోషల్ డ్రైవ్

## విద్యాశాఖ ఆదేశాలతో కార్యాచరణ షురూ




**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి:** నేటి నుండి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. బడిబాటలో భాగంగా గ్రామంలో బడిఈడు పిల్లలను గుర్తించి వారిని స్కూళ్లలో చేర్పించ నున్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఐదేళ్లు పిల్లలను గుర్తించి వారి ప్రభుత్వ స్కూళ్లలో చేర్పిస్తారు. ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లను పెంచడానికి బడిబాట కార్యక్రమాన్ని రూపొందించారు. బడిఈడు పిల్లలను బడిబాట పట్టించేందుకు బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ చేపట్టింది. నేటి నుండి ఈనెల 17వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమాయత్నం అయింది. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు వేసవి సెలవులను మే నెల చివరి వరకు కుదించారు. గురువారం బడిబాట కార్యక్రమానికి అన్ని పాఠశాల స్థాయి ప్రజాప్రతినిధులతో సంబంధిత విభాగాలతో సమన్వయ సమావేశాలు విద్యాశాఖ ప్రారంభించింది. గ్రామసభల ద్వారా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ విద్యార్థుల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయ సహకార సంఘాలు ఆశా కార్యకర్తలు అధ్యక్షతన బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలలో జెండా కార్యక్రమంలో నిర్వహించారు. నేటి నుండి ప్రారంభమయ్యే బడిబాట లో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ 17 వరకు జరుగుతుంది. మొదటి రోజు నుంచి ప్రతి ఇంటికి బడిబాట కార్యక్రమం ఎన్ఎంసి సభ్యులు బ్యానర్లతో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ ప్రతి ఇంటికి చేర్చనున్నారు. ఇందులో భాగంగా ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు ప్రభుత్వం విద్యార్థులకు సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. అంగన్వాడీలలో ఉన్న విద్యార్థులకు నర్సులలో ఒకటవ తరగతిలో చేర్పించేలా సమన్వయ కార్యక్రమాలకు శ్రీకరం చుట్టారు. బడిఈడు పిల్లలు బడి బయట ఉంటే బడి మానేసి చాలాకాలం పాఠశాలకు హాజరు కాని వారిని స్వయం సహాయక సంఘాలతో గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా సమన్వయం చేయనున్నారు. ప్రత్యేక అవసరాల గల విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో భవిత కేంద్రాల్లో నమోదు చేయించే విధంగా చర్యలు చేపట్టనున్నారు. ప్రతి గ్రామం పట్టణాల్లో ఏరియాలో ఐదు నుంచి 14 సంవత్సరాల పిల్లలను బడి బయట ఉండే పిల్లలను గుర్తించి వారిని కచ్చితంగా పాఠశాలలో నమోదు చేయించేలా కార్యక్రమాన్ని ఈ సందర్భంగా చేపడుతున్నారు. బాల కార్మికులను గుర్తించి పాఠశాలల నమోదును ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టనున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కనీసం అడ్మిషన్లు లేని పాఠశాలలను గుర్తించి ఈసారి అందుబాటులో అడ్మిషన్లు పెంచే విధంగా బడి బాట కార్యక్రమాన్ని విద్యాశాఖ చేపట్టింది.

### బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



(టి. వెంకటేష్ త్రియంబక్ పేట్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు. వాయిస్..) బడిబాట కార్యక్రమం ఈనెల మూడు నుంచి 17 వరకు నిర్వహిస్తున్నాం అందుకుగాను గురువారం సమన్వయ సమావేశం నిర్వహించి ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. బడిఈడు పిల్లలను కచ్చితంగా పాఠశాలల్లో ఉండాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం బాల కార్మికులు చాలా కాలంగా పాఠశాలకు హాజరుకాని వారిని ప్రత్యేకంగా గుర్తించి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఎస్ రోల్ మెంట్ గా కింద 10 ఏళ్లకు లక్ష్యాన్ని నిర్దేశించాం అంగన్వా డీలో నర్సరీ పూర్తి చేసిన వారిని ఒకటవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయం అవగాహన కార్యక్రమం చేపట్టనున్నారు.



ప్రతి కుటుంబానికి

# మూడు లక్షల రూపాయలు ఇవ్వాలి...

### తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి..

**హైదరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో అత్యధికంగా వెనుకబడిన ఎంబిసి 36 కులాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సంచారజాతులు ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి అన్నారు. అందుకు టీఎస్ ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా అత్యంత వెనుకబడిన ఎంబిసి 36 కులాలకు ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మా స్థితిగతులను జీవన విధానాన్ని చూసి ముఖ్యమంత్రి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని కానీ బీసీ లో ఉన్న పెద్ద కులాలతో పోటీ పడలేం కాబట్టి మా 36 కులాలకు టి ఎస్ ఎం బి సి కార్పొరేషన్ ద్వారా ప్రతి కుటుంబానికి 3 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. అలానే సంచారజాతుల ఎంబిసి 36 కులాల యువతకు ఉపాధి శిక్షణ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని బీసీ కార్పొరేషన్ ప్రకటించిన ఇప్పటివరకు పథకాలు స్కీము సంబంధించినవి కార్యారూపం దాల్చలేదన్నారు. సంచార జాతుల సమస్యల పరిష్కారం కోసం బోయిన్పల్లి వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను కలిశామని సానుకూలంగా స్పందించారని శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఎమ్మెస్ నరహరి తెలిపారు.

# జనగామ కలెక్టరేట్ లో శతాబ్ది ఉత్సవాలు పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూమాలలు వేసి అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ టి రాజయ్య, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, జెడ్పీటీసీ లు, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, వివిధ శాఖల అధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జనగామ జిల్లా అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. జిల్లాలో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న అభివృద్ధిని వివరించారు.

# పాలకుర్తి గ్రామ పంచాయతీలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు



**పాలకుర్తి - విశాలభారతి ;** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో బాగంగా పాలకుర్తి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ వీరమనేని యాకాంతరావు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమములో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి బి శ్రీనివాస్ నల్లా నాగిరెడ్డి ఎంపిపి పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరు నవీన్ కుమార్, ఉపసర్పంచ్, ఎంపిటిసి లు, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామములో ముఖ్య నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి


# గుడిలో ప్రత్యేక పూజలు

**చిట్యాల, విశాలభారతి :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అర్చకులు దౌలతాబాదు వాసుదేవ శర్మ, నాగేశ్వర శర్మ ఆచార్యత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ శాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి, వరకాంతం నర్సిరెడ్డి, జిట్టా శేఖర్, భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.



# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**నూతనకల్ - విశాలభారతి :** జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నూతనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ముందు జాతీయ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్నారని గాదరి కిషోర్ కుమార్ ఉస్మానియా ఉద్యమ నేతగా ఉండి ఉద్యమంలో పాల్గొని ప్రస్తుతం తుంగతుర్తి అభివృద్ధికి నిరంతన తోడ్పడుతున్నాడని వారు అన్నారు .ఈ సందర్భంగా తెలంగాణ అమరులను గుర్తు చేసుకుని ఆనాటి ఉద్యమస్మృతులను యాదికి తెచ్చుకున్నారు .ఈ కార్యక్రమం లో కందాల దామోదర్ రెడ్డి, ఎంపీపీ బుర్రెడ్డి కళా సంజీవ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఎంపీటీసీ లు, మండల నాయకులు బత్తుల సాయిలు గౌడ్, సురేందర్ నాయక్, గాజుల తిరుమల రావు , వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నరు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఉద్యమ తీవ్రతను నేమరేసుకున్న నాయకులు..

**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం రాంనగర్ గుండు లో ఘనంగా జరిగాయి. అడిగ్మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు బిజెపి సీనియర్ నాయకులు గానుకపాటి సూర్యనారాయణ శర్మ, బాబు, కిషోర్, కౌండిన్య ప్రసాద్, వంశీ, శ్యామ్ లక్ష్మణరావు హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ ఆనాటి ఉద్యమ తీరును గుర్తు చేసుకుంటూ వివరించి మాట్లాడారు. అమరుల త్యాగాలను వృధా కానివ్వమంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, అరవింద్, నాగరాజు, గౌరీ శంకర్, దుర్గ నర్సింగ్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆకాంక్షల దీక్ష దినంగా పాటిస్తూ న్యూడెమోక్రసీ జెండా ఆవిష్కరణ

**సూర్యాపేట - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆకాంక్షల దీక్షదినంగా పాటిస్తూ సిపిఐ (యం. యల్ )న్యూడెమోక్రసి కార్యాలయం చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం లో జెండా ఆవిష్కరణను సీపీఐ (ఎమ్,ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ ఎగరవేశారు ఈ సందర్భంగా అయిన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు సంతోష కరమైనది ప్రజాస్వామిక పోరాట ఫలితం పోరాట క్రెడిట్ మొత్తం కెసిఅర్ ఆయన పార్టీ తమ ఖాతాలో వేసుకున్నారు. ఓట్లను సీట్లుగా, సీట్లను పదవులుగా పదవులను అధికార దర్పనికి దర్జాకు హుందాగా చిరునామాగా మలుచుకుంది. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచింది. ఈ తొమ్మిది సంవత్సరాలలో ఆకాంక్షలు ఆకాంక్షలుగానే మిగిలాయి ఉద్యోగాలు, నీళ్లు నిధులు ,అస్థిత్వం,గౌరవం ప్రజా స్వామిక సమాజం ఇలా ఎన్నెనో విధానాల చుట్టా ఆశల గుళ్ళు కట్టుకున్న తెలంగాణ ప్రజలకు నిరాశే మిగులుతున్నది మిగిలింది. ఇచ్చిన నోటిఫికేషన్స్ ఇస్తూ అరకొర భర్తీ చేస్తూ నిరుద్యోగులందరిని కోచింగ్ సెంటర్ల చుట్టు తిప్పుతూ ఉద్యోగ ఆశలను అందని ద్రాక్షాల మార్చారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి , బొడ్డు శంకర్, వై ఎల్ జిల్లా కార్యదర్శి,కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కారింగుల వెంకన్న, పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పోలేబొయిన కిరణ్, ఎస్ కే సయ్యద్, పెద్దింటి అశోక్ రెడ్డి, మందడి శ్రీధర్,శ్రవణ్, శశి, పుప్పాల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విశాల భారతి - పాలకుర్తి** : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించి అనంతరం రాజీవ్ చౌరస్తాలో బైకు ర్యాలీ అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తదనంతరం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి గౌడ్, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 వందల మంది అమరుల త్యాగాలను చూసి చెలించిన పోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయని నమ్మితే టీఆర్ఎస్ 9 ఏళ్ళ పాలనలో దళిత ముఖ్యమంత్రి లేదు.

- దళితులకు మూడెకరాల భూమి లేదు
- దళితులందరికి దళితబంధు అందరికీ లేదు
- ఇంటికో ఉద్యోగం లేదు నిరుద్యోగ భృతి లేదు
- ఉచిత ఎరువులు లేవు
- రైతు ఋణమాఫీ లేదు
- రైతులకు పంట నష్ట పరిహారం లేదు
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవు
- కొత్త రేషన్ కార్డుల ఊసే లేదు
- కొత్త పెన్షన్లు ఇచ్చేది లేదు
- ఉద్యమకారులకు స్వేచ్ఛ లేదని అన్నారు.

కెసిఆర్ హయాంలో తెలంగాణ 6లక్షల కోట్లు అప్పు కెసిఆర్ కే సాధ్యం ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ మోసపూరిత హామీలకు అంతే లేదు అని తెలిపారు మనం సాధించుకున్న తెలంగాణ అమరుల త్యాగాలతో సకలజనుల సమ్మెతో, లక్షల మంది ఉద్యమకారుల లాఠీ దెబ్బలు తింటే వచ్చింది. అలాంటి తెలంగాణ నేడు ఒక కుటుంబం చేతుల్లో బంది అయిపోయింది. అమరవీరుల త్యాగాలకు గౌరవం రావాలంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలి అంటే నియంత పాలనను అంతంచేయాలి అంటే మరో తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిందే, నీళ్లు నిధులు నియామకాల పేరుతో నాలుగు కోట్ల ప్రజలను మోసం చేసి నిధులు నియమాకాలను ఒక కుటుంబానికే పరిమితం చేసిన ఆ కుటుంబ పాలనను అంతమందించాలని మాట్లాడుతూ ప్రపంచం నలుమూలాలలో ఉన్న తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కారు పోతుల శ్రీనివాస్ గౌడ్,చిలువేరి పెంటయ్య జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్ బొమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణ్ రాఘవాపురం సర్పంచ్ సోమ శ్రీను ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ సేవాదళ్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాస్ హరీష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బైక్ అని ఐలేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి కార్యదర్శి కమ్మగాని మహేష్, మండల నాయకులు నిరటి చంద్రయ్య గాదపాక ఎల్లయ్య బైరు భార్గవ్ నారగాని ఎల్లయ్య తుడుసు బిక్షపతి గాదగాని సోమయ్య చిలువేరి సంపత్ సుధాకర్ ఉపసర్పంచ్ లు బోడ మహేందర్ నునవత్ హరిలాల్ మండల యువజన నాయకులు కదుదురి ప్రభాకర్ కమ్మగాని శ్రావణ్ బానోతు రమేష్ లకావత్ రవికుమార్ బత్తిని అశోక్ ధరావత్ సురేష్ కొండ శ్రీను బోడ రవి కూన్సూత్ రవి భూక్యా దేవేందర్ అశోక్ లకావత్ తిరుపతి లకావత్ హతిరం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సోమేశ్వర ఆలయంలో ఘనంగా తెలంగాణ





- రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు
- మామిడి తోరణాలు విద్యుత్ దీపాలతో ఆలయాలు అలంకరణ
- భక్తులకు ఉచిత ప్రసాద వితరణ

**విశాల భారతి - పాలకుర్తి** : పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అర్చకులు రాష్ట్ర సంకల్పం చెప్పి శ్రీ సోమేశ్వర స్వామిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను మామిడి తోరణాలు,పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. దేవాలయంలో భక్తులకు ఉచిత ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## వాజేడు మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**విశాల భారతి - వాజేడు** : ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్రంలోని వివిధ గ్రామపంచాయతీలో ఈరోజు జాతీయ జెండా ఎగరేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది వాజేడు మండల కేంద్రంలో తాసిల్దార్ సర్వర్ పాషా కొబ్బరికాయ కొట్టి జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాల ఫలితమే తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సర్వర్ పాషా వాజేడు సర్పంచ్ తల్లాడి ఆదినారాయణ ఎంఈఓ వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ మరియు టిఆర్ఎస్ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## పాఠశాలలో జండా ఆవిష్కరణ

మేడిపల్లి విశాలభారతి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మరియు మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు పోస్ట్ ఆఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ను సన్మానించిన పోస్టల్ సూపరిండెంట్



**జఫర్ గడ్ - విశాలభారతి** : జనగామ జిల్లా జఫర్గడ్ మండలం కేంద్రంలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఏబీపీఎం అంకుస్ పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉత్తమ సర్వీస్ అందించినందుకు వరంగల్ పోస్టల్ సూపర్డెంట్ నరసింహారావు వారిని ఘనంగా సన్మానించారు. ఉమ్మడి వరంగల్ పోస్టల్ సబ్ డివిజన్లో పిఎల్ఐసి, ఆర్పిఎల్ఐసి పాలసీలు చేర్పించడంలో అంకుస్ ఉత్తమ కృషి చేసినందుకు వారికి సర్టిఫికెట్ అందజేసి సన్మానించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల సేవలు చాలా అవసరమని ప్రతి ఉద్యోగి ముందంజలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వరప్రసాద్, ఐపీఓ సుమన్ గౌడ్, పోస్టుమాస్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యంజాల్ మున్సిపాలిటీలో వేడెక్కిన రాజకియం



**విశాల భారతి, ఇబ్రహీంపట్నం** : తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి పై అసమ్మతి సెగలు రగులుతున్నాయి. గురువారం చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన పాలకవర్గ సాధారణ సమావేశానికి గైర్హాజరైన కాంగ్రెస్ కౌన్సిలర్లు... శుక్రవారం రాగన్నగూడ వార్డు ఆఫీసులో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసమ్మతివర్గానికి చెందిన కౌన్సిలర్లు మాట్లాడుతూ రెండున్నరేళ్ల పదవీకాలం ఒప్పందం ప్రకారం తమకు ఇవ్వాల్సిందనేనని పట్టుబట్టారు. సంవత్సర కాలంగా సమస్యను దాటవేస్తున్నారని ఆరోపించారు. చైర్ పర్సన్‌కు, మల్‌రెడ్డి కుటుంబానికి వ్యతిరేకంగా ఇకపై ప్రత్యక్షంగానే పోరాటానికి సిద్దమవుతామన్నారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసేందుకు వెనుకాడబోమన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో త్వరలోనే బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. మల్‌రెడ్డి కుటుంబం ఇచ్చిన వాగ్దానం మేరకు నడుచుకోవట్లేదన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్తామన్నారు. చైర్ పర్సన్ పీఠాన్ని వదులుకోకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయమన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని, వీలైనంత త్వరగా మల్‌రెడ్డి బ్రదర్స్ సమస్యను పరిష్కరించాలన్నారు. అయితే అసమ్మతి వర్గంలోని ఇద్దరు కౌన్సిలర్లు... చైర్ పర్సన్ చెంతన చేరారు. రాగన్నగూడ వార్డు ఆఫీసులో నిర్వహించిన భేటీలో వీరు పాల్గొనలేదు. తుర్కయంజాల్ మున్సిపల్ ఆఫీసులో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో చైర్ పర్సన్‌తో పాటు వారు పాల్గొన్నారు. పదవిని వదులుకోలేక మల్‌రెడ్డి బ్రదర్స్ కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేసి, వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వబోమని బెదిరిస్తున్నట్లు అసమ్మతి నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**కోదాడ - విశాల భారతి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగం మరువలేనిది అని సిపిఐ చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర పదోవ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా చిలుకూరు మండల కేంద్రంలోని పుట్టపాక శ్రీనివాస్ భవన్ ఎదుట సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర అభివృద్ధి సూచికే తెలంగాణ అమరులకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని అన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలని ఉచిత విద్య వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ అమరవీరుల స్పూర్తితో పాలకవర్గాలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతపనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, సిపిఐ గ్రామ కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సుల్తాని వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటయ్య, కస్తూరి సత్యం, దొడ్డ నాగేశ్వరరావు, హుస్సేన్, వడ్డేపల్లి కోటేష్, మాచర్ల వెంకటి, షేక్ మహిముదా బేగం, లక్ష్మయ్య, నాగుల్, మాధవరపు, వెంకటి, చిల్లా వెంకటి, రామకృష్ణ, తిరుమలరావు పాల్గొన్నారు.

# బీఎస్పీ మద్దతుతోనే తెలంగాణ ఏర్పాటు

**తెలంగాణ ప్రజల కోసం ఏం సాధించారాని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారు : ఇర్పా రవి కుమార్ దొర జిల్లా అధ్యక్షులు**



**విశాలభారతి - భద్రాచలం:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పార్లమెంటు ఉభయ సభల్లో చర్చ జరుగుతున్నప్పుడు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హోదా కాకుండా ప్రత్యేక రాష్ట్రంగానే ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రాంత ప్రజలందరూ కోరిన విధంగా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు జి మాయావతి మద్దతు ప్రకటించారని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇర్పా రవి కుమార్ దొర అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు నిధులు నియామకాలు నీటి మీద రాతగా మారాయని తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితున్ని చేస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే కూకటి వేళ్ళతో పెకిలిస్తారని అన్నారు. ఆంధ్ర పాలకులు నీళ్లు నిధులు నియామకాలు తీసుకెళ్తున్నారని చెప్పిన కేసీఆర్ నేడు నీళ్లు తన పంట పొలాల్లో, నిధులు తన ఖజానాలో, నియామకాలు తన అనుచరులు కనుసన్నల్లో జరుగుతున్నాయని ఇలాంటి అబద్దాలకోరు కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజల ప్రశ్నించాలని ప్రజలకు ఏం చేసావని సంబరాలు జరుపుతున్నామని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలు తప్పించే క్రమంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ అమరుల కుటుంబాలకు ఏం చేశారో శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కానీ నాడు తెలంగాణ కోరలో ప్రాణాలు అర్పించిన మా రోజు వీరన్న, బెల్లి లలిత అక్క, మలిదశ విద్యార్థి వీరులు శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్య లాంటి ఎందరో అమరులు త్యాగాల ను మరచి నేడు కేసీఆర్ కుటుంబం మాత్రమే పదవులను అనుభవిస్తూ,నీళ్లు,నిధులు,నియామకాలు,తమ కుటుంబమే దోసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 కోట్లతో ఉత్సవాలు చేసే ప్రభుత్వం ఎందుకు రైతులు పంట అకాల వర్షాలతో తడిసి ముద్దయి పోయిన సత్వర చర్యలు చేపట్టడం లేదు అన్నారు. నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేసి, టిఎస్‌పిఎసి ప్రశ్న పత్రాలు లీకేజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.డబల్ బెడ్ రూమ్, జాడ కనపించలేదు, దళితులకు ముఖ్యమంత్రి మూడు ఎకరాల భూమి, లేకుండా పోయాయని అన్నారు. కేవలం తెలంగాణ బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ ఆరంగ్రేటం వల్ల మాత్రమే దళిత బంధు, అంబేద్కర్ 125 అడుగుల ఎత్తు విగ్రహం, సచివాలయం అంబేద్కర్ పేరు పెట్టారని చిత్తశుద్ధి ఉంటే దళిత ముఖ్యమంత్రిని ప్రకటించే దమ్ము కేసిఆర్ కు ఉందా అని సవాలు విసిరారు ఒకవైపు ప్రజలు కష్టాల్లో ఉంటే ఉత్సవాల పేరుతో మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో. పూనెం నరేష్.తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోనే తెలంగాణ అగ్రగామి

**పాశం వారి గూడెంసర్పంచ్.. పాశం అలివేలమ్మ..**

**గుర్రంపోడు - విశాలభారతి** : తెలంగాణ ఆవిర్భావ మరియు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాయలయంలో,జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామ సర్పంచ్ పాశం అలివేలమ్మ . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరవీరులు మరియు గౌరవ ముఖ్యమంత్రి పోరాట పలితమే ప్రత్యేక తెలంగాణ అని అన్నారు. నేడు దేశంలోని రాష్ట్రల్లో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్రనాయకులు పాశం గోపాల్ రెడ్డి. గ్రామ వార్డు సభ్యులు కంచుజొ లక్ష్మణాచారి. నేతల ఇద్దమ్మా. గ్రామ పంచాయతీ సెక్రెటరీ నవలత. ఆశ వర్కర్స్ శ్రీలత. ఆయా సత్తమ్మ. గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి. మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

**ఇచ్చింది మేమే-తెచ్చింది మేమే**

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**



**సూర్యాపేట, విశాలభారతి** : నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ నాటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం కొత్త బస్ స్టాండ్ వద్ద సోనియా గాంధీ చిత్రపటానికి పటానికి పాలాభిషేకం చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం పన్నెండు వందల మంది ఆత్మ బలిదానాల తో సోనియాగాంధీ చలించిపోయిందన్నారు. గతంలో బిజెపి అధికారంలోకి వచ్చే సమయంలో చిన్న రాష్ట్రాలుగా తెలంగాణను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాదు పొమ్మనే విధంగా వ్యవహరించిందన్నారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా చేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, బిజెపి అడ్డుపడ్డ విషయం ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. చిన్న రాష్ట్రాలకు మేం వ్యతిరేకం అంటూ బహిరంగంగానే చెప్పుకున్న ఆ పార్టీ నేతలు, తెలంగాణ తమ తోనే సాధ్యం అన్నట్టుగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే టీఆర్ఎస్ ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని ఆనాడు కెసిఆర్ సోనియా గాంధీతో చెప్పిన మాట వాస్తవం కాదా అన్నారు. మోసం చేసే నైజం కాంగ్రెస్‌కు ఎప్పుడూ లేదని అది కెసిఆర్ వంట బట్టిందని గుర్తుకు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ప్రజలను తప్పుదారి పట్టించి ఉద్యమం చేసిన కేసీఆర్, ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ప్రగతి భవన్ కే పరిమితమవుతున్న సీఎం ఏ ఒక్క ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట, ఇలా రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్న కేసీఆర్ కు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు, ప్రజలు, ఉపాధ్యాయ, ఉద్యోగుల గొంతుకను తొక్కి పట్టిస్తూ కెసిఆర్ రాజుల వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆగ్రహానికి గురైన ఏ పరిపాలకులు కూడా ప్రపంచంలో మనుగడ కొనసాగించిన దాఖలాలు లేవన్నారు. ప్రజల ఆకాంక్షను గౌరవించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి మనమంతా రుణపడి ఉండాలన్నారు.

# ఏం సాధించారని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

**నియోజకవర్గంలో నీలి జెండా ఎగిరే వరకు నిద్రపోను • పాలకుర్తి అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షులు జీలకర రవికుమార్**

**పాలకుర్తి - విశాలభారతి :** బహుజనులకు రాజ్యాధికారం రావాల్సిందేనని, పాలకుర్తి నియోజకవర్గంలో నీలిజెండా ఎగరవేసే వరకు నిద్రపోయేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు జీలకర రవికుమార్ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం 1569 మంది ప్రాణ త్యాగం చేస్తే కనీసం వారి కుటుంబాలను పట్టించుకొని ప్రభుత్వం నేడు దశాబ్ది ఉత్సవాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నామని, పాలకుర్తి నియోజకవర్గంలోని బహుజనలంతా ఏకమై వేడుకలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బెహెంజీ మాయావతి కేంద్రంలో 36 మంది ఎంపీలతో కలిసి తెలంగాణ బిల్లుకు మద్దతు తెలపడంతోనే తెలంగాణ వచ్చిందని గుర్తుచేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ 9ఏళ్లలో పాలకుర్తిలో బహుజనులకు చేసిన మేలు ఏంటో చెప్పాలని నిలదీశారు. ఎంతమందికి దళితబంధు ఇచ్చారో? ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు




పంపిణీ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రుణ మాఫీ చేయకుండా, దళితులకు మూడెకారాలు భూమి ఇస్తానన్న హామీలు మరిచిన ప్రభుత్వం రైతులకు పట్టించుకునే పాపాన పోలేదని కనీసం పంటనష్టం కూడా చెల్లించనందుకు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలా? అని ఘాటుగా స్పందించారు. అందుకే రాబోయే రోజులలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి గడ్డపై నీలి జెండా ఎగురే వరకు నిదురపోను అని స్పష్టం చేశారు. బహుజనులంతా ఏకమవ్వాలని, దోపిడి దొరల పాలనకు చరమ గీతం పాడాలని, బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు పడమటింటి. భాస్కర్ పాలకుర్తి మండల కోకన్వినర్ చెరిపెల్లి. కుమార్ బహుజన నాయకులు,ఉప్పుగల్లు. సోమయ్య, అజ్మీరా చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దశాబ్దిక ఉత్సవాల డ్రామా

**మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి**

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి:** ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల డ్రామ ఆడుతున్నాడని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ భవన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి, సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల డ్రామ ఆడుతున్నాడని ఆయన ఆరోపించారు. సోనియా గాంధీ, అమరుల త్యాగా మూలంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలు తెలంగాణ ఆత్మ గౌరవం కొరకు, నీళ్లు, నిధులు, నియామకాలు పైనే కొనసాగాయని తెలిపారు.ఆంధ్ర పాలకులపై 60 ఏళ్ల అలుపెరగని పోరాటంతో ముందుకెళ్లిన తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో, సోనియా గాంధీ గారి ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువకులు, నిరుద్యోగులు, రైతులు, బడుగు బలహీన వర్గాల



ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. తెలంగాణ ప్రజల జీవితాలు మారకపోగా, ఆందోళనకు గురికావాల్సిన పరిస్థితిని సీఎం కేసీఆర్ సృష్టించాడని తెలిపారు. ఖచ్చితంగా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకునే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు తాహీర్ బిన్ హాందం, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రూరల్ ఇన్ చార్జి భూపతి రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు వేణు రాజ్, రాష్ట్ర ఎన్.ఎస్.యూ.ఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, కార్పొరేటర్ రోహిత్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభుద్ బిన్ హాంధన్, పీసీసీ మెంబర్ ఈసా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, ఉష, మలైకా బేగం, అబ్దుల్ ఏజాజ్, వినయ్, సేవాదళ్ సంతోష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడే రామకృష్ణ, ముస్తాఫ, వినోద్, అశ్రఫ్, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గురి పెట్టి చదివితేనే లక్ష్యం సాధ్యం

**పత్రికల ద్వారా సగానికి పైగా విజయం..**

**నల్గొండ - విశాలభారతి :** నాది పేద కుటుంబమే.. కష్టాలంటే ఏంటో తెలుసు. తల్లిదండ్రులు పడే బాధ తెలుసు. అందుకే కష్టపడి చదివి నేడు జిల్లా అదనపు కలెక్టర్ స్థాయికి వచ్చానని అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు అన్నారు. నాలాంటి పేద పిల్లలే గురిపెట్టి చదివి లక్ష్యాన్ని సాధించి కన్నవారి కలలు సహకారం చేయాలని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం చదువుతున్న అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తాను హాస్టల్ లో ఉండి ఎంతో కష్టపడి చదివానని ప్రతి ఒక్కరు మూస పద్ధతిలో కాకుండా శ్రద్ధతో చదవాలన్నారు. ప్రతి ఒక్కరికి తెలివి ఉంటుందని దానిని గుర్తించి నిరంతరాయంగా చదవాలని చదివేప్పుడు ఇతరులతో పోటీ తగదని నాకు నేనే పోటీ అనే భావనతో చదవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి చదువుకోవడానికి ఒక షెల్టర్ కావాలని ఆ అవకాశాన్ని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం అందిస్తుందని, షెల్టర్ అందివ్వడమే కాకుండా పేద విద్యార్థులకు కావలసిన పుస్తకాలను ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భం



గా ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రా నిర్వాహకులను ప్రశంసించారు. జీవితంలో ఎవరు ఓడిపోరని ఎక్కడో అక్కడ స్థిరపడతారని పేర్కొన్నారు. ఎన్ని పనులు చేసిన అంతిమ లక్ష్యంగా గౌరవపద ఉద్యోగం పొందాలన్నదే ప్రతి ఒక్కరి ఉద్దేశం అన్నారు. నేటి విద్యార్థులు చదవడం కంటే వినటానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని అలా కాకుండా చదివి ఆ వెంటనే నోట్స్ రాయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతిరోజు పత్రికలో చదవడం అలవర్చుకోవాలని పత్రికలు చదవడం ద్వారా సగానికి పైగా లక్ష్యాన్ని సాధించినట్లే అన్నారు. ట్రస్టు సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ కార్య నిర్వాహక కార్యదర్శి పి నర్సిరెడ్డి, కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య, తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, బండ శ్రీశైలం, ప్రభావతి, పొట్టబత్తిని యాదగిరి, పాలడుగు నరేష్, పెరిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బంచరాయితండ లో చినుకు పడితే చిత్తడే

**బంచరాయితండ లో నిలిచిన నీళ్లు, పంచాయతీ పైకం అంత స్వాహా . సర్పంచ్ సమగ్ర విచారణ చేపట్టాలి**

## తూతుమంత్రంగా గ్రామసభలు

పేరుకే నర్సరీ నాలుగు సంవత్సరాల కాలంలో నాటిన చెట్లేవి

నాణ్యతలేని సిసి రోడ్లు రోడ్లపై ఇంకీ ఉన్న వర్షపు నీరు

తక్షణమే సర్పంచ్ శరత్ పై చర్యలు తీసుకోవాలి: బానోత్ దేవేందర్ నాయక్











**విశాల భారతి - మహ బాద్ :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. నాణ్యత లేని సిసి రోడ్లు వేసి గ్రామ ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని బానోత్ దేవేందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల క్రితం హరితహారం కార్యక్రమంలో వేసిన చెట్లు అని ఎటుపోయే అని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ గల్లీలో డాక్టర్ చెత్త కోసం గల్లిలకు ఎందుకురదని విమర్శించారు. సర్పంచ్ శరత్ వేసిన సిసి రోడ్లు నాణ్యత లేనందువలన సిసి రోడ్లపై నీరు ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని వాపోయారు. అంతేకాకుండా గత 20 రోజుల నుండి బంచరాయితండ గ్రామ పంచాయతీ లో రోజు రోజుకీ సమస్యలు ఎక్కువ అవుతున్నాయని కొరవి మండలం ఎంపీడీవో గారికి సమస్యల పత్రం అందజేసిన ఇప్పటి వరకు కురవి ఎంపీడీవో స్పందన లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. బంచరాయితండ సమస్యలు పరిష్కరించడం ఎంపీడీవో గారు మీ వల్ల కావడం లేదా లేక సర్పంచ్ శరత్ తో కుమ్మతయ్యారా అని ప్రశ్నించారు. సిసి రోడ్డు వేసిన కూడా ఇప్పటిదాకా సైడ్ మట్టి వేయకపోవడం సరికాదు అన్నారు. బంచరాయితండలో అసలు గ్రామసభలు తూతు మంత్రంగా జరుగుతున్నాయి అని అన్నారు. సర్పంచ్ శరత్ పై సమగ్రహ విచారణ చేపట్టాలని సమస్యల వినతి పత్రం అందజేసిన సమస్యలు పరిష్కరించడంలో ఎంపీడీవో విఫలం, అయ్యారని అన్నారు. బంచరాయితండ పై ఎంపీడీవో సవితి తల్లి ప్రేమ ఎందుకు చెబుతున్నారు అని ప్రశ్నించారు. పై అధికారులు తక్షణమే సమస్యలపై దృష్టి సారించి వెంటనే ఎంపీడీవో, సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో బంచరాయితండ గ్రామ ప్రజలు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంతోమంది అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాస్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం గుణాత్మకంగా అభివృద్ధి చెందిందని విద్యా వైద్యం వ్యవసాయం సాగునీరు తాగునీరు అన్ని రంగాల్లో ఎంతో గణనీయమైన అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, జడ్పిటిసి సుంకరి దనమ్మ యాదగిరి, డిప్యూటీ తాసిల్దార్ నాయక్, ఆర్ ఐ మల్లికార్జునరావు, ఎ ఆర్ ఐ రఫీ, సీనియర్ అసిస్టెంట్ రేణుక కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, అధికారులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో...**

చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయులకు నివాళులు అర్పించి మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం ఎందరో అమరవీరుల బలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని కూడా లెక్కచేయకుండా పోరాటం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచే విధంగా అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీడీవో లాజర్, ఎంపీటీసీలు పెద్దబోయిన సత్తయ్య, కో ఆప్షన్ సభ్యులు మోసిన్, ఏపీవో శ్రీలత, సూపరింటెండెంట్ రజిత, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ కార్యాలయంలో**

**చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దశాబ్దాల పోరాట ఫలితం నీళ్లు నిధులు దౌర్జన్యాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎనలేని పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని అన్నారు. ఎందరో అమరవీరులు ప్రాణాలను సైతం రాష్ట్ర సాధన కోసం త్యాగం చేశారని వారందరినీ స్మరించుకొని వారి ఆశయ సాధనకి ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి, కౌన్సిలర్లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.**



# ఏం సాధించారని దశాబ్ది వేడుకలు

**ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చాలి**
**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి**

**బానోత్మహా బాద్ - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉన్న అమర వీరుల స్థూపానికి పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సబ్బండ వర్గాల సమస్యలను పరిష్కరించకుండ కేసీఆర్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాడని అన్నారు. ఉద్యమ ఆకాంక్షలు ,అమర వీరుల కలలను రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయి అరాచక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆంధ్ర పెట్టుబడి దారులకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం ప్రజలంతా సమాయత్తం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మలి దశ పోరాటానికి సిద్ధం కావాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్**



**మేడిపల్లి - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థి ,యువకుల కోసం సీఎం కెసిఆర్ చేసింది ఏమీ లేదని నీళ్ళు,నిధులు ,నియామకాల అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు చదువులను పక్కన పెట్టి, యూనివర్సిటీ లని బంద్ చేసి "జై తెలంగాణ" అని నినదిస్తు ఉద్యమించారనీ, 1200 వందల మంది విద్యార్థుల, యువకుల త్యాగాలతో ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ,యువకుల పట్ల సీఎం కెసిఆర్ చిన్న చూపు చూస్తున్నారని తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చకుండా సీఎం కెసిఆర్ నియంత పాలన సాగిస్తున్నాడని, ఉద్యమ ఆకాంక్షలు నేరవేర్చడం కోసం నేటి విద్యార్థి, యువత మలి దశ పోరాటానికి సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ .. ఆనాడు ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం, కేజీ నుండి పిజి వరకు ఉచిత నిర్బంధ విద్య అమలు, ఆంధ్ర కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను నిషేదిస్తాన్న కెసిఆర్ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ విద్యను పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ శ్రీ చైతన్య,నారాయణ లకు తెలంగాణ లో రెడ్ కార్పెట్ పరుస్తూ వారికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ.. ఆనాడు ఉద్యమ కేంద్రాలుగా ఉన్న యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ యూనివర్సిటీ లను ప్రోత్సహిస్తున్నారని, ఇంటికో ఉద్యోగం అన్న కెసిఆర్ వాడకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని, తన ఇంటికి మాత్రం అయిదు ఉద్యోగాలు ఇచ్చుకున్నారనీ ఉద్యోగాల భర్తీ కోసం, ఫలితాల విడుదల కోసం కూడా ధర్నాలు, ఉద్యోగ నోటిఫికేషన్లలో పూర్తిగా తప్పుల తడకలు ,పేపర్ లీకేజీ లు * జరుగుతున్నాయని విద్యార్థి ,యువకులు తమ సమస్యలపై తెలంగాణలో రోడెక్కని రోజు లేదని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ బకాయిలు విడుదల లేదని రాష్ట్రంలో విద్యార్థుల సంక్షేమం కోసం ఒక్కనాడు కూడా సీఎం కెసిఆర్ సమీక్ష చేయ లేదని , విద్యార్థులకు బడ్జెట్ లో నిధులు సరిపడా *కేటాయించలేదు.ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో అడుగుపెట్టే దైర్యం కెసిఆర్ కి లేదని యూనివర్సిటీల్లో, పాఠశాలలు, కళాశాలల్లో పాఠాలు చెప్పే సార్లు లేరని వాటిని కూడా కేసీఆర్ భర్తీ చేయడం లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వల్ల మారింది కేవలం రాష్ట్ర సరిహద్దులు ,జిల్లాలు మాత్రమే కానీ ,ప్రజల జీవన ప్రమాణాలు మారలేదని, మారింది అభివృద్ధి చెందింది కేవలం కల్వకుంట్ల కుటుంబం & బి. ఆర్ .ఎస్ పార్టీ వారే అని అందుకే బంగారు తెలంగాణ అంటుంది కేవలం కెసిఆర్ భజన బ్యాచ్ మాత్రమేనని ఇది భ్రమల తెలంగాణ గా మారిందని కేవలం ఓట్లు,సీట్ల పై ఉన్న ప్రేమ కెసిఆర్ కి ఉద్యమ సమయంలో కీలకంగా పోరాడి ఉద్యమానికి ఊపిరినిచ్చిన విద్యార్థుల, యువకుల పట్ల లేదని కెసిఆర్ పై మరో పోరాటానికి విద్యార్థులు, యువకులు సిద్ధం కావాలని పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్, సామజిక కార్యకర్తలు పంగ ప్రణయ్, మార్టిన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్, రాజు, సిద్ధు, సాయి, దుర్గా ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు


**చర్ల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి గారు జాతీయ జెండాని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో చర్ల జడ్పిటిసి శాంత ఎంపీపీ కోదండ రామయ్య గారు ఎంపీటీసీ మడకం పద్మ తాటి జ్యోతి యూత్ కాంగ్రెస్ డివిజన్ సెక్రెటరీ సాయి చరణ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అలవాల బాలు ,తాటి రామకృష్ణ, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు సాయిల్ రమేష్, భాస్కర రావు, న్యాయవాది పరిటాల సంతోష్అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమరుల త్యాగఫలం, కెసీఆర్ పోరాట ఫలితం తెలంగాణ ఆవిర్భావం

### నకిరేకల్ ఏంపీపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు

**నకిరేకల్,- విశాలభారతి:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాయలయంలో ఏంపీపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరులు,ముఖ్యమంత్రి కెసీఆర్ పోరాట పలితమే ప్రత్యేక తెలంగాణ అని అన్నారు. నేడు దేశంలోని రాష్ట్రల్లో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అండాలు మండలంలోని వివిధ గ్రామాల ఏంపిటీసి సభ్యులు సామ మల్లమ్మ ,గాధగోని శ్రీలత కొండయ్య ,దాసరి విరార్జున్ ,లోడే సాగర్ మరియు మండలపరిషత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## అమరవీరుల పోరాట ఫలితమే తెలంగాణ

### రాష్ట్రం - సిఐ శివరాం రెడ్డి

**చిట్యాల - విశాలభారతి :** ఎందరో అమర వీరుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం అని సీఐ శివరాంరెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్యాల పోలీస్ స్టేషన్లో సిఐ శివరాం రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న పోరాటంలో ఎంతో మంది అమరవీరులు ప్రాణాలను సైతం త్యాగం చేశారని వారిని స్మరించు కుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుల్ లు హోంగార్డులు పాల్గొన్నారు.





# ప్రత్యేక ధర్మం కాదు.. ఓబిసిలో చేర్చాలని ర్యాలీ పెట్టండి

### లింగాయత్ లకు మాయమాటలు చెప్పి విడగొడుతున్నారు ● జూన్ 4న మహాధర్నాలో ఎవరూ పాల్గొనవద్దు
### వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ ముస్తాపురే విజ్ఞప్తి



**హైదరాబాద్, జూన్ 2 :** ప్రశాంతంగా ఉన్న వీరశైవ లింగయత్ సమాజాన్ని చీల్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, పక్కరాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఇక్కడ లింగాయత్ లను పక్కదారి పట్టిస్తున్నారని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి తెలంగాణ అధ్యక్షులు అశోక్ ముస్తాపురే ఆందోళన వెలిబుచ్చారు. వీరశైవులు, లింగాయత్ లు తెలంగాణలో ఐక్యంగానే ఉన్నారని, సనాతన ధర్మానికి విరుద్ధంగా కొందరు ర్యాలీలు చేసేందుకు పూనుకోవడం సరికాదని అన్నారు. వీరశైవ లింగాయత్ హింధూ ధర్మ పరిరక్షణకై సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద మధ్యతరగతి లింగాయత్ లను విడగొట్టి లబ్ది పొందేందుకు ర్యాలీ చేస్తున్నారని, దీనివల్ల రాబోయే రోజుల్లో తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాల్లోకి వెళ్తూ వీరశైవ లింగాయత్ ల కోసమే ఈ కార్యక్రమం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ ధర్మానికి కట్టుబడి ఉండి ఉంటే.. "ప్రత్యేక ధర్మం కోసం మా నినదాం కాదు.. వీరశైవ లింగాయత్ లింగాయత్ లను ఓబీసీలో చేర్చాలనే డిమాండ్ కోసం ర్యాలీ చేస్తున్నామని ప్రకటించాలి" అని అశోక్ డిమాండ్ చేశారు. అలా ప్రకటిస్తే యావత్ వీరశైవ లింగాయత్ సమాజం కూడా ర్యాలీలో పాల్గొనేందుకు ముందుకొస్తుందని చెప్పారు. అందువల్ల తమ బాంధవులు అప్రమత్తంగా ఉండాలని, రేపు జరగబోయే ర్యాలీకి ఎవరూ హాజరు కావొద్దని కోరారు. 108 సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామిజీ సంస్థాన్ మట్ (బిచ్కుంద) స్వామి మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రం నుంచి కొందరు వచ్చి ఇక్కడ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ర్యాలీకి తెలంగాణ, ఏపి రాష్టాల ప్రజలు హాజరుకాకూడదని సూచించారు. సనాతన హిందూ ధర్మానికి కట్టుబడి ఉంటే, ప్రత్యేక ధర్మం కోసం కాదని అంటే బసవేశ్వర, రేణుకచారుడు చిత్రపటాలను పెట్టగలరా అని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్నచోట విడగొట్టే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున్ బర్మని మాట్లాడుతూ.. ప్రత్యేక మతం కోసం నిర్వహించ తలపెట్టిన ర్యాలీని అన్నివర్గాలు బహిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా వీరశైవ లింగాయత్ యువజనులు అందరికీ అవగాహన కల్పించేందుకు కృషి చేసి, మహాధర్నాకు హాజరుకాకుండా చూడాలని పిలుపునిచ్చారు. యువజన అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, ప్రదీప్ చిన్న మాట్లాడుతూ.. లింగాయత్ ల పేరిట చేస్తున్న ప్రత్యేక ధర్మానికి తాము విరుద్ధమని అన్నారు. ఈ ర్యాలీని తిప్పికొట్టాలని కోరారు. తెలంగాణలో వీరశైవులు 95 శాతం ఉంటే లింగాయత్ లు నాలుగైదు శాతమే ఉన్నారని పేర్కొన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు రుద్రమదేవి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో బసవేశ్వరుని జయంతి నిర్వహిస్తూ ఆత్మగౌరవంతో ఉన్నామని, పక్కరాష్ట్రం నుంచి వచ్చి ప్రత్యేక ధర్మం కోసం, మైనార్టీలమంటూ చేస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి హాజరైన పలువురు స్వాములు మాట్లాడుతూ.. భారతదేశం వసుదైక కుటుంబం అని, ఐక్యంగా ఉన్న మనుషులను వివిధ వర్గాలుగా విభజించాలనుకోవడం సరికాదని అన్నారు. వీరశైవులు, లింగాయత్ లు అంతా ఒక్కటేనని, హిందూ సనాతన ధర్మానికి విరుద్ధ చర్యలు తగవని హెచ్చరించారు. ఈ సమావేశంలో వీరశైవ లింగాయత్ సంఘం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందారే దిగంబర్, అడ్వకేట్ కద్రి రాజశేఖర్, పలువురు తెలంగాణకు చెందిన స్వాములు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

జెండా ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు రమావత్ భాష్య

**విశాలభారతి - భద్రాచలం :** భద్రాచలం పట్టణం లోని రాజుపేట కాలనీలో ఉన్న ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు రమావత్ భాష్య జెండా ఆవిష్కరించారు. అనంతరం రమావత్ భాష్య ఉపాధ్యాయులు కె.వి. రమణమూర్తి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలంగాణ బానిస సంకెళ్లను బద్దలు కొట్టి తెలంగాణ ముక్తిని చేసిన రోజనివారన్నారు. తెలంగాణ ప్రాంతం అంతా ఆకలి అర్ధనాథాలతో అట్టుడికి పోయేదని దొర ల కబంధహస్తాలలో తెలంగాణ యావత్ ప్రజానికం నలిగిపోయే వాళ్ళని భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం వినలేని పోరాటాలు చేయడం జరిగిందని వేలాదిమంది విద్యార్థులు మేధావులు ఉద్యోగస్తులు ఉద్యమ ఫలితంగా తెలంగాణ ఏర్పాటు జరిగిందని వారన్నారు నీళ్లు నిధులు నియామకాలు వంటి ప్రధానమైన డిమాండ్లతో తెలంగాణ ఉద్యమం కొనసాగిందని ప్రొఫెసర్ జయశంకర్ ముఖ్య భూమిక పోషించారని వారు తెలిపారు కెసిఆర్ తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయడం ప్రధాన ఘట్టమని ముఖ్యమంత్రి కేసీఆర్ ను కొనియాడారు కళాకారులు పెద్ద ఎత్తున వారి ఆటపాటలతో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గొంతు ఎత్తి నినదించారని ధూమ్ దాం కార్యక్రమాలతో ప్రజలను చైతన్యవంతులు చేశారని వారు తెలిపారు ఆంధ్ర పాలన లో తెలంగాణ అన్యాయానికి గురైందని విద్యా ఉద్యోగం ఉపాధి వంటి రంగాల్లో వెనకబడిపోయిందని వారు ఆవేదన చెందారు బీడు పడ్డ పొలాలు రైతుల ఆత్మహత్యలతో తెలంగాణ కంటశ్వాస వర్ణతితమనివారు తెలిపారు. డొక్క లెండిన మట్టి బతుకులు. పండు టాకులా రాలిపోయే తనువులు తెలంగాణ దుస్థితిని విద్య ఉద్యోగం ఉపాధి లేక అనేకమంది నిరుద్యోగులు వీధిన పడ్డారని ఆకలి కేకలతో అలమటించారని వారు అన్నారు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఊపందుకుందని సకలజనుల సమ్మెతో వాడ వాడన ప్రత్యేక తెలంగాణ కోసం తిరుగుబాటు మొదలైందని అనేకమంది కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మందని గర్వంగా తెలిపారు అమరుల త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలంగాణలో ఉన్న ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి పంపకుండా బడికి పంపాలని తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధించాలంటే ప్రతి ఒక్క పిల్లవాడు చదువుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని వారు పిలుపునిచ్చారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారులు గద్దం సుధాకర్ రావు మార్కాపురం సీతారాములు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదావత్ గోవింద్ కారం బాబురావు కొర్స వెంకటేశ్వరరావు అంగన్వాడి టీచర్లు ఆయా విద్యార్థిని విద్యార్థులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు



**మోతె - విశాలభారతి:** మోతె మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొడకండ్ల నర్సిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ కేవలం 9 ఏళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్రంలో అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి పాపి రెడ్డి, రిటైర్డ్ టీచర్ రామస్వామి, మధుసూదన రెడ్డి, నల్లు నాగిరెడ్డి, కృష్ణారావు అంగనవాడి టీచర్ గోవిందమ్మ, తుమ్మగూడెం గ్రామ ఆశా వర్కర్ ఉబ్బ పల్లి ఆరోగ్య, ఉబ్బపెల్లి వెంకటేశ్వర్లు, కంది బండ వెంకన్న, నల్లు లక్ష్మారెడ్డి, మాధగాని మల్లయ్య వార్డ్ మెంబర్, తుమ్మ గూడెం ఏఎన్ఎం లక్ష్మి, తుమ్మగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, గద్దె వెంకట నరసింహారావు, గిరి, నాగయ్య, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరుప్పుల , విశాల భారతి :** దేవరుప్పుల మండలం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవరుప్పుల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎం. రమేష్ నాయక్, దేవరుప్పుల రైతు వేదిక ఆవరణలో దేవరపల్లి మండలం ప్రతి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్, జాతీయ జండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణను దేశంలోనే సమున్నతంగా నిలిపిన కెసీఆర్

**చర్ల, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చర్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సంక్షేమం గురించి కెసిఆర్ అనే పదం లేకుండా చెప్పడం అసాధ్యమని అన్నారు. అది కెసిఆర్ కి తెలంగాణ కి ఉన్న బంధం అని కొనియాడారు. పోరాట యోధుడే పాలకుడై సాధించిన తెలంగాణను సగర్వంగా దేశంలోనే సమున్నతంగా నిలిపిన వేళ దశాబ్ది వేడుకలను ఘనంగా జరుపుకుంటోంది. మన తెలంగాణ నెల తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, యుత్ అధ్యక్షుడు కాకి అనిల్, కార్యదర్శి నెర్ర బోయిన చంద్రశేఖర్, కార్మిక విభాగం అధ్యక్షులు ఇర్ప వసంత్ మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, ఆర్ కొత్తగూడెం మాజీ సర్పంచ్ తూర్రం రవి, ఎనుటి జనార్ధన్ ఉద్యమ నాయకులు పటాన్ మహబూబ్, కోటి నరేష్,బీర జయమ్మ, వరలక్ష్మి పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, గోర్ల రాజబాబు, పంపాన రాము, ఎడ్ల రామదాసు, తోటమల్ల రవి, కోంభతిన రాము, తడికల బుల్లెబ్బాయి, గోరింట్ల వేంకటేశ్వరరావు,రావుల కిషోర్ అంబోజి సతీష్,తడికల చంద్రశేఖర్,కోంగూరి రాజా,కోంగూరి వేంకటేశ్వరరావు, మరియు పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పంజా రాజు పాల్గొనడం జరిగింది.

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో దశాబ్ది ఉత్సవాలు

**పాలకుర్తి - విశాలభారతి :** జనగామ జిల్లా పాలకుర్తి తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో జాతీయ జండాను ఆవిష్కరించిన పాలకుర్తి సి.ఐ. విశ్వేశ్వర్, పాల్గొన్న ఎస్ఐ తాళ్ల శ్రీకాంత్, పోలిస్ సిబ్బంది.






## కామ్రేడ్ జలగం జనార్ధన్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

● న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్

**యాదాద్రిభువనగిరి - విశాల భారతి:** సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి,విప్లవ ప్రతిఘటనోద్యమ అమరుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ రెండవ వర్ధంతి సందర్భంగా ,జూన్ 6న మోట కొండూరు మండలం ఇక్కుర్తి లో బహిరంగ సభ ను విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో కామ్రేడ్ జన్ను వర్ధంతి బహిరంగ సభ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,కామ్రేడ్ జన్ను సార్ సాహసవంతమైన విప్లవ సైనికుడని,ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు ఎంతో మందికి ఆపద సమయంలో అండగా ఉన్నారని అన్నారు. విప్లవ ప్రజా ఉద్యమాలను బలహీన పరచడానికి, ప్రజలపై దాడులు చేస్తూ, విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడిన అనేక సంఘటనలను ఎంతో చాకచక్యంగా ఎదుర్కొని నిలబడిన దైర్యశాలి కామ్రేడ్ జన్నన్న అని పేర్కొన్నారు. పాలక వర్గాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, నిరంతరం ప్రజల్లో ఉండి,వారికోసమే జీవించిన త్యాగశీలి,ఆదర్శ కమ్యూనిస్టు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ కె ఎం ఎస్,హమాలీ కార్మికులు కాకల్ల కనకయ్య, బుగ్గ నర్సింహులు,బుగ్గ కొమురయ్య, ఎమ్మా బాలరాజు, బైకని బిక్ష పతి, కాకళ్ళ మల్లేశ్, కాకల్ల సిద్దులు, ఎర్ర గోకుల రంజిత్,మేక రమేష్, దోమల సిద్దులు, కొజిగ వీరయ్య,కడారి పర్వతాలు, బోళ్ల శ్రీశైలం,బండి సిద్దులు, దోమల పాండు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పల - విశాలభారతి :** దేవరుప్పుల మండలం,పెద్దమడూరు గ్రామానికి చెందిన మెల్కాపురం రాజు కుమారి (శివకుమారి)వివాహ రిసెప్షన్ శుక్రవారం పెద్దమడూరు గ్రామంలో జరగగా ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొని నూతన వధూవరును అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కూతాటీ నరసింహులు, జిల్లా యువజన నాయకులు పానుగంటి కృష్ణ, నాయకపు శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కోశాధికారి కారుపోతుల రాజు,నాయకపు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
హైదరాబాద్
శనివారం
03 జూన్ 2023
CINEMA



## రజనీకాంత్- లోకేష్ కాంబో..

## విలన్‌గా స్టార్ హీరో..!

కోలీవుడ్ యంగ్ డైనమిక్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం స్టార్ హీరో విజయ్‌తో 'లియో' మూవీ చేస్తున్నాడు. గత ఏడాది ఇదే జూన్‌లో రిలీజ్ చేసిన 'విక్రమ్'తో మూవీ లవర్స్‌కి సరికొత్త సినిమా యూనివర్స్‌ని పరిచయం చేయడంతో ఇప్పుడు లియో సినిమాపై ప్రేక్షకుల్లో ఊహించని అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఇక ఇక్కడ నుంచి మరిన్ని క్రేజీ కాంబినేషన్‌లు లోకేష్ నుంచి రానున్నాయి అని మూవీ లవర్స్ చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నారు. ఈ తరుణంలో తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్‌తో త్వరలో చేయనున్న మూవీ నుంచి ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం విజయ్‌తో 'లియో'లో నటిస్తున్న యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా రజిని సినిమాలో కూడా కనిపించనున్నాడని సమాచారం. ఇక రజిని సినిమాలో కూడా అర్జున్ విలన్‌గానే కనిపించనున్నట్టు తెలుస్తోంది. దీంతో తలైవర్ వర్సెస్ అర్జున్ ఉంటుందని కూడా స్ట్రాంగ్ బజ్ ఉంది. మరి ఈ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ పై త్వరలో మరింత క్లారిటీ రావాల్సి ఉంది.



## ఆర్జీవీ 'వ్యూహం'..

### జగన్, భారతి పాత్రలు రివీల్

సీనియర్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరో బయోపిక్ సినిమాకు రంగం సిద్ధం చేశారు. వాస్తవ ఘటనలతో సినిమాలు చేయడంలో దిట్ట అయిన ఆర్జీవీ ఈసారి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జీవితం ఆధారంగా 'వ్యూహం' పేరుతో ఓ సినిమాను తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తోన్నారు. ఈ సినిమాలో వైఎస్ జగన్ పాత్రలో 'రంగం' ఫేమ్ అజ్మల్ నటించబోతున్నట్లు వర్మ ప్రకటించాడు. ఇక భారతి పాత్రలో మానస నటించనున్నట్టు తెలిపారు. గురువారం ఈ సినిమా స్టిల్స్‌ను రిలీజ్ చేశారు. ఇందులో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫోటోపై చేతిని ఆనించి దీర్ఘ ఆలోచనలో అజ్మల్ కనిపిస్తోన్నాడు. మానస లుక్ అచ్చం జగన్ భార్య భారతిని తలపిస్తూ కనిపిస్తోంది. ఈ స్టిల్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి.

## మెగాస్టార్ 'భోళా మానియా' అదిరింది



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'భోళా శంకర్'. మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోసారి తమ అభిమాన మెగా హీరోను మాస్ అవతార్‌లో చూసేందుకు అభిమానులు కుతూహలంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ ప్రోమోను చిత్ర బృందం నిన్న విడుదల చేసింది. 'భోళా మానియా'సాంగ్ ప్రోమో అంటూ దీన్ని రిలీజ్ చేయగా.. మాస్ బీట్‌తో అదిరిపోయింది. చిరంజీవి లుక్ ఆకట్టుకునేలా ఉంది. దీంతో మెగాస్టార్ అభిమానులను ఈ పాట ఓ రేంజ్‌లో ఆకట్టుకుంటోంది. యూట్యూబ్‌లో ఈ ప్రోమో ఒక ఊపు ఊపేస్తుంది. ఇక దీనికి సంబంధించిన పూర్తి సాంగ్‌ను ఈనెల 4వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మణిశర్మ కుమారుడు మహతి స్వరసాగర్ సంగీతం అందించారు. భోళా మేనియా అంటూ సాగే ఈ తొలిపాటను రామజోగయ్య శాస్త్రి రచించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్స్ కమర్షియల్స్ బ్యానర్లు కలిసి నిర్మిస్తున్న ఇక సినిమాను రామ్‌బ్రహ్మం సుంకర ప్రొడ్యూజ్ చేస్తున్నారు.

## ఫుల్ కామెడీతో 'పరేషాన్' అదిరిపోయింది..

గత ఏడాది హారర్ థ్రిల్లర్ చిత్రం 'మాసూద'తో మంచి హిట్ అందుకున్న యంగ్ నటుడు తిరువీర్.. మరోసారి హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం 'పరేషాన్'. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా సమర్పణలో వచ్చిన ఈ సినిమా ఆడియన్స్ నుంచి మంచి హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఇందులో తిరువీర్ నటనకు మాత్రం ప్రేక్షకులు ఫిదా అయిపోయారనే చెప్పాలి. ఇక రూపక్ రొనాల్డ్‌సన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో తిరువీర్‌కు జోడీగా పావని కరణం నటించింది. సిద్దార్థ్ రాళ్లపల్లి నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమాను వాల్తేరు ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మితమైంది. ఇక కథ విషయానికి వస్తే.. ఐసాక్(తిరువీర్) తనతో తన ఫ్రెండ్స్ సత్తి, పాషా మైదక్ అలాగే ఆర్జీవీలు సింగరేణి ప్రాంతంలో అల్లరి చిల్లరగా తిరుగుతూ ఉంటారు. వీరంతా తాగుడుకు బాగా బానిసలు కాగా ఓ రోజు సత్తి, పాషాలకు అర్జెంట్‌గా డబ్బు అవసరం పడడంతో ఐసాక్ తన తండ్రి డబ్బులు ఇస్తాడు. అలాగే మరోపక్క ఐసాక్, శిరీష(పావని కరణం) తో డీప్ లవ్‌లో ఉంటాడు. అయితే వీరిద్దరూ శారీరకంగా కూడా ఒకటి కావడంతో ఆమె ప్రెగ్నెంట్ అయ్యినట్టుగా ఐసాక్ కి తెలుస్తుంది. మరి ఇలా తెలిసిన తర్వాత వారికి ఎదురైన ఇబ్బందులు ఏంటి? ఈ సమయంలో తన ఫ్రెండ్స్ ఏం చేశారు అనే ఇతర అంశాలు తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూడాల్సిందే. ఇందులో ముఖ్యంగా యశ్వంత్ మ్యూజిక్ ఈ చిత్రానికి పెద్ద ఎసెట్ అని చెప్పొచ్చు. అలాగే వాసు సినిమాటోగ్రఫీ కూడా డీసెంట్ గా ఉంది. డైలాగ్స్ బాగున్నాయి. కాగా ఈ సినిమా తాజాగా ఓటీటీ ప్లాట్‌ఫామ్ డీల్ లాక్ చేసుకుంది. సోనీ లివ్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ సినిమా రానుంది. అయితే, సోనీ లివ్‌లో ఎప్పటి నుంచి స్ట్రీమ్ అవుతుందో ఇంకా స్పష్టత రాలేదు. ఈ చిత్రం నేడే విడుదల కావటంతో ఓటీటీలోకి వచ్చే సరికి మరిన్ని వారాలు పట్టే అవకాశం ఉంది.





## జూన్ 9న వరుణ్ తేజ్- లావణ్యల

# నిశ్చితార్థం..!

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి ప్రేమలో ఉన్నట్లుగా చాలా కాలంగా టాలీవుడ్‌లో గుసగుసలు వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ప్రేమ వార్తలు కేవలం రూమర్స్ మాత్రమే అంటూ వరుణ్‌తేజ్‌తో పాటు లావణ్య త్రిపాఠి గతంలో క్లారిటీ ఇచ్చారు. అయితే మరోసారి వీరి పెళ్లి వ్యవహారం వార్తల్లోకెక్కింది. ఈ జంట నిశ్చితార్థం డేట్ ఫిక్సయినట్లు తెలుస్తోంది. ఈ నెల 9న వీరి నిశ్చితార్థం జరుగనున్నట్లు ఓ న్యూస్ తెరపైకి వచ్చింది. హైదరాబాద్‌లో ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది సన్నిహితుల సమక్షంలో సింపుల్‌గా ఈ ఎంగేజ్‌మెంట్ వేడుక జరుగనున్నట్లు సమాచారం. ఎంగేజ్‌మెంట్ రోజే ఈ జంట పెళ్లి డేట్‌పై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతోన్నారు. వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్ రూమర్స్ టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.